




EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

# SUPHALA AKSHARAM


## త్రివిధ దళాల సమన్వయానికి 25 ఏళ్లు

- రజతోత్సవ వేడుకలు నిర్వహించిన సమీకృత రక్షణ సిబ్బంది ప్రధాన కార్యాలయం
- భవిష్యత్ సన్నద్ధతకు సమన్వయం, ఏకీకరణే కీలకమని స్పష్టం
- సంయుక్త కార్యాచరణ సామర్థ్యాలపై ప్రత్యేక చర్చలు





FRIDAY 2ND OCTOMBER 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 197 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 02,అక్టోబర్ 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :197 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJ-GIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI




# సివిల్ సర్వీసు లక్ష్యం ప్రజాసేవే: ప్రధాని మోదీ

- ప్రతి ఉద్యోగికి 'నాగరిక్ దేవోభవ' నినాదం కావాలి
- పేదల ఆవేదనను అర్థం చేసుకునే మనసు అవసరం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 01 అక్షరం న్యూస్:**

దేశ ప్రజలకు సేవ చేయడమే సివిల్ సర్వీసు ఉద్యోగుల ప్రధాన లక్ష్యంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. సిటిజన్ ఫస్ట్ అనే భావనతో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పనిచేయాలని, 'నాగరిక్ దేవోభవ' అనే ఆలోచనను తమ విధుల్లో ఆచరణలో పెట్టాలని సూచించారు. యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా గురువారం న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన సివిల్ సర్వీసు వ్యవస్థ భవిష్యత్తు దిశపై పలు కీలక సూచనలు చేశారు. దేశంలో వేగంగా జరుగుతున్న పట్టణీకరణను దృష్టిలో ఉంచుకొని అధికారులు కొత్త సవాళ్లకు సిద్ధంగా ఉండాలని ప్రధాని అన్నారు. నగరాల విస్తరణ, మౌలిక సదుపాయాల అవసరాలు, పెరుగుతున్న జనాభా ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొనేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని సూచించారు.



## సింగరేణి ప్రగతికి

# బలమైన ఊపు

- బొగ్గు రవాణా, సరఫరాలో గణనీయ వృద్ధి
- విద్యుత్ అవసరాలకు అండగా నిలుస్తున్న సంస్థ

**హైదరాబాద్, అక్టోబర్ 01 అక్షరం న్యూస్:**

ప్రస్తుత ఆర్థిక సంవత్సర తొలి అర్ధభాగంలో సింగరేణి సంస్థ పలు కీలక రంగాల్లో గణనీయమైన పురోగతిని నమోదు చేసింది. బొగ్గు ఉత్పత్తి, రవాణా, విద్యుత్ కేంద్రాలకు సరఫరా వంటి అంశాల్లో వృద్ధి సాధిస్తూ రాష్ట్ర ఇంధన అవసరాలకు బలమైన మద్దతు అందిస్తోంది. ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావం కారణంగా విద్యుత్ వినియోగం పెరుగుతున్న పరిస్థితుల్లో సింగరేణి కీలక పాత్ర పోషిస్తున్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. సంస్థ విడుదల చేసిన వివరాల ప్రకారం తొలి ఆరు నెలల్లో మొత్తం 299.4 లక్షల టన్నుల బొగ్గు రవాణా నిర్వహించింది. గత ఏడాది ఇదే కాలంతో పోల్చితే ఇది నాలుగు శాతం వృద్ధిగా నమోదైంది. గనుల నుంచి విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలకు బొగ్గును వేగంగా తరలించడంలో అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టడం వల్ల ఈ పురోగతి సాధ్యమైందని సంస్థ వర్గాలు పేర్కొన్నాయి. బొగ్గు తవ్వకాలలో కీలకమైన ఓవర్‌బర్డెన్ తొలగింపు పనుల్లో కూడా సింగరేణి మెరుగైన ఫలితాలను నమోదు చేసింది. గనుల అభివృద్ధికి అవసరమైన మట్టి, రాళ్ల తొలగింపులో పదకొండు శాతం వృద్ధి నమోదైంది. దీంతో భవిష్యత్ ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడానికి అవసరమైన మౌలిక పరిస్థితులు మరింత బలపడినట్లు అధికారులు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉష్ణ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరాలో సింగరేణి విశేష పురోగతి సాధించింది. తొలి అర్ధ సంవత్సరంలో 198.2 లక్షల టన్నుల బొగ్గును సరఫరా చేయగా, ఇది గత ఏడాదితో పోల్చితే 24.58 శాతం అధికం. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి నిరంతరాయంగా కొనసాగేందుకు ఈ సరఫరా ఎంతో దోహదపడుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు.



## పాలేరులో విద్యుత్ రంగానికి

# రూ.205 కోట్ల ఊతం

- విద్యుత్ మౌలిక వసతుల బలోపేతానికి భారీ నిధులు
- విద్యుత్ శాఖ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి - గ్రీన్ పవర్ ఉత్పత్తికి ప్రభుత్వం ప్రాధాన్యం

**ఖమ్మం, అక్టోబర్ 1 అక్షరం న్యూస్:**

పాలేరు నియోజకవర్గంలో విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు గత 34 నెలల కాలంలో రూ.205 కోట్ల నిధులు మంజూరు చేసి పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని తరుణి హాట్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీసు కమిషనర్ సునీల్ దత్‌తో కలిసి తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థకు చెందిన డివిజనల్ ఇంజనీర్ విద్యుత్ నిర్వహణ ఖమ్మం గ్రామీణ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు.

మిగతా 2 లో

## ఖైరతాబాద్ ఉపఎన్నికపై

# హైకోర్టులో పిటిషన్

- విజయారెడ్డి లంచ్ మోషన్ దాఖలు
- తుది తీర్పు వరకు ఎన్నికలు నిలిపివేయాలని విజ్ఞప్తి
- మంగళవారానికి విచారణ వాయిదా

**హైదరాబాద్, అక్టోబర్ 01అక్షరం న్యూస్:**

ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉపఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయకుండా భారత ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ దివంగత నేత పీజేఆర్ కుమార్తె పి. విజయారెడ్డి తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆమె తరపున దాఖలైన లంచ్ మోషన్ పిటిషన్‌పై ప్రధాన



న్యాయమూర్తి ధర్మాసనం విచారణ చేపట్టింది.

మిగతా 2 లో

- అసాధారణ ధైర్యసాహసాలకు రాష్ట్ర ప్రభుత్వ గౌరవం
- స్మిత్ మచ్చర్ సేవలను కొనియాడిన ముఖ్యమంత్రి

**గాంధీనగర్, అక్టోబర్ 01 అక్షరం న్యూస్:**

కెప్టెన్ స్మిత్ మచ్చర్ తీవ్రంగా గాయపడినప్పటికీ, పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు అసాధారణ సమయస్ఫూర్తితో వ్యవహరించారు. తీవ్ర ఒత్తిడి, ప్రాణాపాయ పరిస్థితుల మధ్య కూడా విమాన నియంత్రణను కోల్పోకుండా ప్రయాణికుల భద్రతను కాపాడేందుకు కృషి చేశారు.తీవ్ర

# 174 ప్రాణాలను కాపాడిన

# కెప్టెన్‌కు గుజరాత్ గరిమా పురస్కారం

ఫ్లైదుబాయ్ విమానంలో జరిగిన అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించి 174 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన భారతీయ పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్‌కు గుజరాత్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక 'విశిష్ట గుజరాత్ గరిమా పురస్కారం' ప్రకటించింది. ఈ విషయాన్ని గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ వెల్లడించారు. దేశ గౌరవాన్ని పెంచే విధంగా కెప్టెన్ చూపిన సేవలను గుర్తిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు ప్రయాణిస్తున్న ఫ్లైదుబాయ్ విమానంలో ఈ ఘటన చోటుచేసుకుంది. విమానం గగనతలంలో ఉండగానే సహ పైలట్ ఆకస్మికంగా కాక్‌పిట్‌లో దాడికి పాల్పడినట్లు సమాచారం. ఈ దాడిలో





గాయాలతో ఉన్నప్పటికీ కెప్టెన్ స్మిత్ మచ్చర్ ధైర్యాన్ని కోల్పోకుండా విమానాన్ని సురక్షితంగా నడిపించారు. అనంతరం సౌదీ అరేబియాలోని తబూక్ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేసి అందరి ప్రాణాలను రక్షించారు. ఆయన చూపిన ధైర్యం వల్లే పెను విషాదం తప్పిందని విమానయాన రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

మిగతా 2 లో

# రాజకీయానికే వన్నె తెచ్చిన మహోన్నత వ్యక్తి బిరుదు'

## - ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు.

**పెద్దపల్లి జిల్లా / సుల్తానాబాద్ / అక్టోబర్ 01 / అక్షరం న్యూస్.**

మాజీ ఎమ్మెల్యే, స్వర్గీయ బిరుదు రాజమల్లు 76వ జన్మదిన వేడుకలను గురువారం రోజు సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు హాజరై బిరుదు కుటుంబ సభ్యులతో కలిసి వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, సుల్తానాబాద్ మండల కేంద్రంలో జన్మించిన రాజమల్లు తన రాజకీయ ప్రస్థానాన్ని కారోబారు గా ప్రారంభించి సర్పంచ్, ఎం.పీ.పీ. ఎమ్మెల్యే తో పాటు తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా అనేక పదవులను అనుభవించి రాజకీయాలలో తనదైన ముద్రను వేసి నియోజకవర్గ వ్యాప్తంగా అనుచర గణంతోపాటు అభిమానులను సంపాదించుకున్న మహోన్నత వ్యక్తని కొనియాడారు. స్వర్గీయ బిరుదు రాజమల్లు తో రాజకీయ ప్రస్థానం చేసిన అనేకమంది వివిధ పదవులలో ఉన్నారని గుర్తు చేశారు. తాను రాజ మల్లన్న కు ప్రేయ శిష్యుడినని తెలిపారు. స్వర్గీయ బిరుదు రాజమల్లు అవినీతికి తావు లేకుండా, నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా సేవలందించిన నాయకుడని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అనంతరం గత పది సంవత్సరాలుగా రాజమల్లు జయంతిని పురస్కరించుకొని నిరుపేదలకు అందిస్తున్న చీరేలు మున్సిపల్ కార్యాలయ సిబ్బందికి



అందించారు. ఈ కార్యక్రమంలో బిరుదు రాజమల్లు సతీమణి సుశీల తో పాటు మున్సిపల్ చైర్మన్ ,నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి అనుచర గణం, అభిమానులు, వివిధ గ్రామాల సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సింగిల్ విండో చైర్మన్ లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ-3 జీఎం సుంకరి మధుసూదన్ రావుకు పాత్రికేయుల జన్మదిన శుభాకాంక్షలు

## - శాలువాతో ఘనంగా సన్మానం

**రామగిరి, పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 01 (అక్షరం న్యూస్):**

ఆర్జీ–3 జనరల్ మేనేజర్ సుంకరి మధుసూదన్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం జీఎం కార్యాలయంలో రామగిరి మండల పాత్రికేయులు ఆయనను శాలువతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ.. సుంకరి మధుసూదన్ రావు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహిస్తూ, వృత్తిపరంగా మరింత అభివృద్ధి సాధించాలని కోరుకున్నారు. ఆయన సేవలు నిరంతరం కొనసాగాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పీవీ రావు, చిందం రమేష్, కృష్ణ, కొండ్ర సుకుమార్, చింతం కిరణ్ కుమార్, జ్యోతుల ప్రవీణ్, సూత్రం శ్రీధర్, మహేందర్, రఘుపతితో పాటు సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# మానసిక వికలాంగుల పిల్లలకు పండ్ల పంపిణీ

**కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 01/అక్షరం న్యూస్:**

ప్రధానమంత్రి సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా బీజేపీ జమ్మికుంట పట్టణ శాఖ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో సత్యసాయి సదన్ మానసిక వికలాంగుల పాఠశాలలో పండ్ల పంపిణీ, సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ హాజరై విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ మానసిక వికలాంగుల పిల్లల పట్ల ప్రతి ఒక్కరూ ఆప్యాయత, అనురాగంతో వ్యవహరించాలని సూచించారు. వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరినీ సమానంగా గౌరవిస్తూ మానవ సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలతో కొంత సమయం గడిపి వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వారికి అవసరమైన సహకారం అందించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బచ్చు శివకుమార్, కడెం సతీష్,టంగుటూరి రాజ్‌కుమార్, పొనగంటి రవికుమార్, సతీష్, దయ్యాల ప్రభాకర్, ఎండీ నసురుద్దీన్, సిరియాల విజయ్, యమసాని సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన సమాజం

## కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్

## ఐదో వార్డు అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ మాసం కార్యక్రమం

**కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 01/అక్షరం న్యూస్:**

జమ్మికుంట మున్సిపాలిటీ ఐదో వార్డు పిట్టలవాడలోని అంగన్వాడీ కేంద్రంలో కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్ ఆధ్వర్యంలో తొమ్మిదో రాష్ట్రీయ పోషణ్ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నిర్వహిస్తున్న పోషణ్ మాసం సందర్భంగా హుజురాబాద్ ప్రాజెక్టు జమ్మికుంట సెక్టార్ పరిధిలో "మన అంగన్వాడీమన బాధ్యత" అనే లక్ష్యంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గర్భిణీలకు శ్రీమంతాల కార్యక్రమం నిర్వహించి పౌష్టికాహారాన్ని అందించారు. ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించి, సరైన సమయంలో అనుబంధ పోషకాహారం అందించడం వల్ల కలిగే ప్రయోజనాలను తల్లిదండ్రులకు వివరించారు. కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తప్పనిసరిగా పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు, పండ్లు, గుడ్లు వంటి పోషకాహార పదార్థాల ప్రాధాన్యతను వివరించారు. చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించడంతో పాటు రక్తహీనతను అరికట్టేందుకు తల్లులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. చిన్నారులకు బాల్యంలోనే సరైన పోషణ, సంరక్షణ అందించడం ద్వారా వారి శారీరక, మానసిక ఎదుగుదలకు బలమైన పునాది ఏర్పడుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల సేవలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మ, టీచర్ కవిత, ఆయా తిరుమలతో పాటు గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ అక్టోబర్ 1/ అక్షరం న్యూస్ :**

ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తోందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ జహీరుద్దీన్ అన్నారు. ములకలపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.రామచంద్రపురం, చౌటిగూడెం, చాపరాలపల్లి, పూసుగూడెం గ్రామాలకు చెందిన పలువురు నిరుపేద కుటుంబాలకు వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను ఈ సందర్భంగా అందజేశారు. చౌటిగూడెంకు చెందిన కోడుమూరి రాజేశ్వరరావుకు రూ. 56,000, చాపరాలపల్లికి చెందిన చి. అంజలికి రూ. 16,000, రామచంద్రపురంకు చెందిన అచ్చన్న కృపకు రూ. 31,000 చొప్పున చెక్కులు పంపిణీ చేశారు. అలాగే పూసుగూడెం పంచాయతీ పరిధిలో జాటూత్ అనితకు రూ. 28,000, గూగులోతు యాకూబ్‌కు రూ. 36,000, ధారావత్ విజయకు రూ. 26,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఆపద సమయంలో ప్రభుత్వ ఆర్థిక భరోసా లభించడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రలేఖ, కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షులు గాడి తిరుపతి రెడ్డి, నాయకులు మిరియాల అవినాష్, శనగపాటి రవి, పూసుగూడెం గ్రామ అధ్యక్షులు భూక్య పతిలాల్, జరుపుల తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

# త్రివిధ దళాల సమన్వయానికి 25 ఏళ్లు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 1 అక్షరం న్యూస్: :**

సమీకృత రక్షణ సిబ్బంది ప్రధాన కార్యాలయం స్థాపనకు 25 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా గురువారం రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 2001 అక్టోబర్ 1న స్థాపించబడిన ఈ సంస్థ రక్షణ దళాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ సందర్భంగా అక్టోబర్ 1ను త్రివిధ దళాల దినోత్సవంగా నిర్వహిస్తూ భారత భూసేన, నౌకాదళం, వాయుసేనల ఉమ్మడి సామర్థ్యాలను గుర్తుచేసుకున్నారు. "సమన్వయం, ఏకీకరణ ద్వారా భవిష్యత్ సన్నద్ధత" అనే అంశంతో నిర్వహించిన రజతోత్సవ కార్యక్రమాల్లో ఉన్నత స్థాయి చర్చలు జరిగాయి. 'త్రిశక్తి మంథన్' పేరిట నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో రక్షణ సిబ్బంది ప్రధానాధికారి, సైనిక వ్యవహారాల శాఖ కార్యదర్శి జనరల్ ఎన్.ఎస్. రాజా సుబ్రమణి, ప్రధాన సిబ్బంది కమిటీ అధ్యక్షునికి సమీకృత రక్షణ సిబ్బంది అధిపతి ఎయిర్ మార్షల్ తేజిందర్ సింగ్ పాల్గొని ప్రసంగించారు. దేశ భద్రతకు ఉమ్మడి వ్యూహాలు ఎంత ముఖ్యమో వారు వివరించారు.
గత పాతికేళ్లలో సమీకృత రక్షణ సిబ్బంది ప్రధాన కార్యాలయం రక్షణ దళాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసినట్లు అధికారులు తెలిపారు. సంయుక్త కార్యాచరణ సిద్ధాంతాల రూపకల్పన, ఉమ్మడి శిక్షణ వ్యవస్థల అభివృద్ధి, సమీకృత విన్యాసాల నిర్వహణ వంటి అంశాల్లో ఈ సంస్థ విశేష కృషి చేసిందని పేర్కొన్నారు. దళాల మధ్య సమాచార మార్పిడి, ప్రణాళికల సమన్వయం మరింత సమర్థవంతంగా మారినట్లు వివరించారు. మానవతా సహాయం, విపత్తు సహాయక చర్యల సమన్వయంలో కూడా ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమావేశంలో వెల్లడించారు. ప్రకృతి విపత్తులు, అత్యవసర పరిస్థితుల సమయంలో మూడు దళాలు కలిసి వేగంగా స్పందించే విధానాన్ని బలోపేతం చేయడంలో ప్రధాన కార్యాలయం చేసిన కృషిని గుర్తుచేశారు. దేశ ప్రజలకు అవసరమైన సమయంలో సమర్థవంతమైన సహాయం అందించేందుకు ప్రత్యేక వ్యవస్థలను రూపొందించినట్లు తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# పాలేరులో విద్యుత్ రంగానికి రూ.205 కోట్ల ఊతం

ఈ సందర్భంగా విద్యుత్ రంగంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన వివరాలు వెల్లడించారు. పాలేరు నియోజకవర్గంలో కొత్త విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణం, అధిక వోల్టేజ్ విద్యుత్ తీగల మార్పిడి, కొత్త విద్యుత్ లైన్ల ఏర్పాటు, విద్యుత్ స్తంభాల నిర్మాణం, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు వంటి పలు కీలక పనులకు నిధులు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే చేపట్టిన పనుల్లో దాదాపు 70 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా వేగంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.రైతులకు ఉచిత విద్యుత్ అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన సంక్షేమ కార్యక్రమాల్లో ఒకటిగా మంత్రి వివరించారు. రైతుల వ్యవసాయ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిరంతరాయంగా విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వ్యవసాయ రంగం బలోపేతానికి విద్యుత్ కీలకమని, రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# ఖైరతాబాద్ ఉపఎన్నికపై హైకోర్టులో పిటిషన్

ఈ వ్యవహారానికి సంబంధించిన ఎన్నికల పిటిషన్ ఇప్పటికే న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో ఉపఎన్నిక ప్రక్రియను నిలిపివేయాలని పిటిషన్‌లో కోరారు. విజయారెడ్డి తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచిన దానం నాగేందర్ ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం సమర్పించారని ఆరోపించారు. ఈ అంశంపై 2024 జనవరిలో దాఖలైన ఎన్నికల పిటిషన్ ప్రస్తుతం సింగిల్ బెంచ్ ఎదుట పెండింగ్‌లో ఉందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఆ పిటిషన్‌పై తుది తీర్పు వెలువడే వరకు ఖైరతాబాద్ ఉపఎన్నిక నిర్వహించరాదని కోరారు. దానం నాగేందర్ పార్టీ ఫిరాయింపు వ్యవహారంలో అనర్హత వేటు విధించాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి గతంలో హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు ఇటీవల దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటిస్తూ తీర్పు ఇచ్చింది. అనంతరం ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించినప్పటికీ అక్కడ కూడా ఉపశమనం లభించలేదు. హైకోర్టు తీర్పు అనంతరం స్పీకర్ కార్యాలయం ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయినట్లు అధికారికంగా ప్రకటించింది. ఎన్నికల నిబంధనల ప్రకారం అసెంబ్లీ స్థానానికి ఖాళీ ఏర్పడిన సందర్భంలో ఆరు నెలల లోపు ఉపఎన్నిక నిర్వహించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఖైరతాబాద్ ఉపఎన్నికల అంశం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. విచారణ సందర్భంగా ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది అవినాశ్ దేశాయ్ వాదనలు వినిపిస్తూ ప్రస్తుతం ఖైరతాబాద్ ఉపఎన్నిక నిర్వహించడం లేదని న్యాయస్థానానికి తెలిపారు. పిటిషన్‌కు విచారణార్హత లేదని పేర్కొన్నారు. అయితే పిటిషనర్ తరఫు న్యాయవాది దీనిని వ్యతిరేకిస్తూ ఎన్నికల పిటిషన్ తుది తీర్పు వచ్చే వరకు ఉపఎన్నికలు చేపట్టరాదని వాదించారు. ఇరువైపుల వాదనలు విన్న ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ప్రతివాదులు అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. దీంతో ఖైరతాబాద్ ఉపఎన్నికల అంశంపై రాజకీయ, న్యాయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

మొదటిపేజీ తరువాయి

# 174 ప్రాణాలను కాపాడిన కెప్టెన్‌కు గుజరాత్ గరిమా పురస్కారం

ఈ ఘటనపై స్పందించిన గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, కెప్టెన్ స్మిత్ మచ్చర్‌ను "గుజరాతీ వీర పుత్రుడు"గా అభివర్ణించారు. ఆయన ప్రదర్శించిన ధైర్యం, బాధ్యత, మానవత్వం దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఇటువంటి సేవలు సమాజంలో విధి నిర్వహణ పట్ల అంకితభావానికి నిలువెత్తు ఉదాహరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న కెప్టెన్ స్మిత్ మచ్చర్ త్వరగా కోలుకోవాలని రాష్ట్ర ప్రజలంతా ఆకాంక్షిస్తున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి విధుల్లో చేరాలని ప్రార్థిస్తూ గుజరాత్‌లోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సోమనాథ్ ఆలయంలో కూడా ఆయన ఆరోగ్యానికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. విమానయాన రంగ చరిత్రలో అరుదైన ధైర్యసాహసంగా నిలిచిన ఈ ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ప్రాణాలను పణంగా పెట్టి 174 మంది ప్రయాణికులను కాపాడిన కెప్టెన్ స్మిత్ మచ్చర్ సేవలు భారతదేశానికి గర్వకారణంగా నిలిచాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. గుజరాత్ ప్రభుత్వం ప్రకటించిన పురస్కారం ఆయన సేవలకు లభించిన మరో విశిష్ట గౌరవంగా భావిస్తున్నారు.

# జిల్లాస్థాయి క్విజ్ లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ.

## - ప్రథమ, ద్వితీయ బహుమతులు సొంతం.

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 1/అక్షరం న్యూస్:**

జిల్లాస్థాయి క్విజ్ పోటీల్లో ఎల్లారెడ్డి మాడల్ స్కూల్ వి ద్యార్థులు ప్రథమ, ద్వితీయ బహుమతులు సొంతం చే సుకొని సత్తా చాటారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలె క్టరేట్ లో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలో పౌజియా ప్రథమ బహుమతి, స్పెల్ బి పోటీలో కే.అశ్విని ద్వితీయ బహుమతి పొందినట్లు పాఠశాల ప్రి న్సిపల్ గాంధీ తెలిపారు.వీరితోపాటు మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో సంగీత పాల్గొని తన ప్రతిభను కనబరి చిందని, వీరికి అదనపు కలెక్టర్ విక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందజేసినట్లు తెలిపారు. విద్యార్థు లకు గైడ్ టీచర్ గా హెచ్. రాజశేఖర్ వ్యవహరించారని తెలిపారు. విజేతలను ప్రిన్సిపల్ తో పాటు , పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు.



# గాంధీ ఒక వ్యక్తి కాదు, అజేయమైన సిద్ధాంతం

- తరాల దిక్సూచి గాంధీ జీ.
- ప్రపంచ నేతలకు ఆదర్శమూర్తి గాంధీ.
- విష ప్రచారాలను తిప్పికొట్టాల్సిన బాధ్యత యువతదే.



మహాత్మా గాంధీ భావజాలం, ఆయన ఆచరించిన మార్గం నేటి తరం యువతకు నిత్య నూతనమైన దిక్సూచి. కష్టాలు ఎదురైనప్పుడు అధైర్య పడకుండా సత్యాన్ని, ధైర్యాన్ని ఆయుధాలుగా చేసుకుని అనుకున్న లక్ష్యాన్ని సాధించే తత్వాన్ని గాంధీజీ జీవితం యువతకు నూరిపోస్తుంది. గాంధీజీ ఈ దేశ యువతకు అత్యున్నత ఆదర్శమూర్తి. ఎందుకంటే ఆయన ఎప్పుడూ చెప్పిన మాటే ఆచరించారు. నాటి యువతను ప్రభావితం చేసినట్లే, నేటి యువత కూడా తమ ఆలోచనలు, మాటలు, చేతలలో నిజాయితీ తో పాటు పారదర్శకత కలిగి ఉండేలా ఆయన మార్గం ప్రోత్సహిస్తుంది. దండి మార్చ్ వంటి సుదీర్ఘ పాదయాత్రలు లేదా సుదీర్ఘమైన ఉపవాస దీక్షలు ఆయన శారీరక, మానసిక దృఢత్వానికి నిదర్శనం. యువత తమ లక్ష్యాల సాధనలో క్రమశిక్షణతో ఎలా ముందడుగు వేయాలో దీని ద్వారా నేర్చుకోవచ్చు. నూలు వడకడం, చేతివృత్తులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా 'స్వదేశీ' సూత్రాన్ని ప్రబోధించారు. నేటి యువత ఉద్యోగార్థులుగా మాత్రమే కాకుండా, 'స్టార్టప్‌లు' స్థాపించి ఇతరులకు ఉపాధి కల్పించే ఆంట్రప్రెన్యూర్లుగా మారడానికి ఈ భావనే మూలం. "ప్రపంచంలో నువ్వు చూడాలనుకుంటున్న మార్పును ముందుగా నీలో తీసుకోరా" అనే సూత్రం సమాజాన్ని విమర్శించే ముందే తమ పాత్ర ఏమిటో గుర్తించే నైతిక బాధ్యతను యువతకు బోధిస్తుంది. కేవలం పాఠ్యపుస్తకాలలోని పాఠాలకో, అక్టోబర్ 2వ తేదీన జరిపే వేడుకలకో పరిమితం కాకుండా, యువత గాంధీజీ గొప్పతనాన్ని లోతుగా అర్థం చేసుకోవడానికి అనేక మార్గాలు ఉన్నాయి. గాంధీజీ రాసిన "నా సత్యశోధన" పుస్తకాన్ని యువత తప్పక చదవాలి. ఒక సామాన్య మానవుడు తనలోని లోపాలను, తప్పులను ఎలా ఒప్పుకుంటూ 'మహాత్ముడిగా' మారాడో ఈ పుస్తకం స్పష్టంగా చూపిస్తుంది. అహ్మదాబాద్‌లోని 'సబర్మతి ఆశ్రమం' లేదా వార్ధాలోని 'సేవాగ్రామ్' వంటి ప్రదేశాలను సందర్శించడం ద్వారా గాంధీజీ పాటించిన నిరాడంబరత, పర్యావరణ స్పృహ తెలుస్తాయి. అలాగే భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, అంబేద్కర్ వంటి ఇతర నేతలతో గాంధీజీ జరిపిన సంభాషణలు, లేఖలు చదవడం ద్వారా నాటి భిన్నమైన సిద్ధాంతాల పట్ల ఆయన చూపిన గౌరవం, ప్రజాస్వామ్య దృక్పథం అర్థమవుతాయి. గాంధీజీ ధైర్యం కత్తితోనో, తుపాకీతోనో చూపించినది కాదు. అది అసామాన్యమైన ఆత్మబలం. ప్రపంచంలోనే అత్యంత శక్తి వంతమైన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరిస్తూ, వారి తుపాకీ గుళ్లకు ఎదురొడ్డి నిలబడ్డారు. శత్రువు దాడి చేసినా సహనాన్ని కోల్పోకుండా వారి మనస్సాక్షిని తట్టడమే గాంధీ చూపిన అసలైన ధైర్యం. దేశ విభజన సమయంలో నవఖాలీ ప్రాంతంలో రక్తపాతం, కోలాహలం జరుగుతుంటే, ప్రాణాలకు తెగించి ఒంటరిగా అక్కడికి వెళ్లి హిందూ-ముస్లిం మైత్రి కోసం శాంతి యాత్ర చేశారు. నాటి బ్రిటిష్ వైస్రాయ్ లార్డ్ మౌంట్‌బాటన్ గాంధీజీని "వన్ మ్యాన్ బౌండరీ ఫోర్స్" అంటే ఒక్కడే ఒక సైన్యంలాంటి వాడు అని ప్రశంసించారు.గాంధీజీ ఆలోచనా విధానం భారతదేశ సరిహద్దులను దాటి ప్రపంచవ్యాప్తంగా ఎందరో మహోన్నత నాయకులకు దిశానిర్దేశం చేసింది. అమెరికాలో నల్లజాతి ప్రజల పౌర హక్కుల పోరాటంలో మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ గాంధీజీ అహింసాత్మక 'సత్యాగ్రహం' సూత్రాన్ని హృదయపూర్వకంగా ఆచరించారు. "క్రీస్తు మనకు సందేశాన్ని ఇస్తే, గాంధీజీ దాన్ని ఆచరించే మార్గాన్ని చూపించారు" అని ఆయన పేర్కొన్నారు. దక్షిణాఫ్రికాలో సుదీర్ఘకాలం సాగిన వర్ణవివక్ష వ్యతిరేక పోరాటంలో నెల్సన్ మండేలా గాంధీజీని తన ఆదర్శంగా తీసుకున్నారు. మయాన్మార్‌లో ఆంగ్ సాన్ సూకీ సైనిక నియంతృత్వానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి గాంధీజీ శాంతియుత నిరసన మార్గాన్నే ఎంచుకున్నారు. ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ గాంధీజీ గొప్పతనాన్ని కొనియాడుతూ "రాబోయే తరాల వారు రక్తమాంసాలు కలిగిన ఇలాంటి ఒక వ్యక్తి నిజంగా ఈ భూమిపై నడిచాడంటే నమ్మలేక పోవచ్చు" అని ప్రశంసించారు.అయితే, ఈనాడు ఏసీ గదుల్లో కూర్చుని, సోషల్ మీడియా వేదికగా చరిత్రను వక్రీకరిస్తూ గాంధీజీపై తప్పుడు కథనాలు ప్రచారం చేసే కొన్ని సంస్థలు, కుట్రపూరిత శక్తులు ఎక్కువయ్యాయి. నాడు స్వాతంత్ర్య పోరాటంలో ఒక్క చుక్క రక్తం చిందించని, బ్రిటిష్ వారికి లొంగిపోయి జీవించిన కొన్ని సంస్తలు ఈనాడు జాతిపిత త్యాగాన్ని అవమానించడానికి తెగబడుతున్నాయి. నాటి చరిత్ర తెలియని నేటి యువతను తమ రాజకీయ స్వార్థం కోసం దిశాతప్పించేందుకు ఈ సంస్థలు గాంధీజీపై విషప్రచారం చేస్తున్నాయి. ఏ రోజూ దేశం కోసం సొంత సుఖాలను వదులుకోని ఈ విమర్శకులు కోట్లాది మంది ప్రజలను ఏకం చేసిన గాంధీ నైతిక ధైర్యాన్ని ప్రశ్నించడం సిగ్గుచేటు.నేటి యువతకు విజ్ఞప్తి ఒక్కటే, వాట్సాప్ యూనివర్సిటీలు, సోషల్ మీడియా ప్రచారాలు, రాజకీయ అజెండాలతో పనిచేసే సంస్థల తప్పుడు కథనాలను గుడ్డిగా నమ్మకండి. గాంధీ జీని విమర్శించే ముందు ఆయన రాసిన అసలైన పుస్తకాలు, నాటి చారిత్రక ఆధారాలు చదవండి. లండన్‌లో దక్కే వైభవాన్ని, కోట్ల ఆస్తిని త్యజించి, ఈ దేశ పేదల కోసం అర్ధనగ్నంగా మారిన ఆ మహాత్ముడి త్యాగం ముందు, నేటి విమర్శకుల కుట్రలు, ఫేక్ ట్రోలింగ్‌లు ఎంతమాత్రం నిలవలేవు. గాంధీ జీ ఒక వ్యక్తి కాదు.ఆయనొక అజేయమైన సిద్ధాంతం. యువత ఆ సత్యాన్ని గ్రహించి, విష ప్రచారాలను తిప్పికొట్టి గాంధీ జీ చూపిన శాంతి, సత్యం, అహింసా మార్గంలో నడవడమే దేశానికి ఇచ్చే నిజమైన నివాళి.

(మహమ్మద్ యూసుఫ్ అలీ )

## వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా పనిచేస్తున్న జర్నలిస్టులపై దాడులు ఆపాలి

టీజేఎంయు యూనియన్ జర్నలిస్టుల మహాసభను జయప్రదం చేయండి -సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ అక్టోబర్ 1/ అక్షరం న్యూస్:**

అశ్వారావుపేట:తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ టీజేఎంయు ఆధ్వర్యంలో అక్టోబర్ 8న అశ్వారావుపేటలో జరగనున్న నియోజకవర్గ ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని మూకమామిడి సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి పిలుపునిచ్చారు.గురువారం మూకమామిడిలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి ఉదయ రాఘవేంద్ర అధ్యక్షతన సంఘ కరపత్రాన్ని ఆవిష్కరించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ...ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా పనిచేస్తున్న జర్నలిస్టులు ఎండనక,వాననక అహోరాత్రులు కష్టపడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారన్నారు.అలాంటి కలం యోధులకు సరైన వృత్తి భద్రత,ఆరోగ్య భద్రత,ఇళ్ల స్థలాలు లేకపోవడం బాధాకరమన్నారు. జర్నలిస్టులపై జరుగుతున్న బెదిరింపులు,అక్రమ కేసులు,వేధింపులను తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు.ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.టీజేఎంయు రాష్ట్ర అధ్యక్షులు ఇనపనూరి ప్రభాకర్ గారి నాయకత్వంలో జరుగుతున్న ఈ పోరాటానికి తమ తరపున పూర్తి మద్దతు ఉంటుందన్నారు.అక్టోబర్ 8 వ తేదీన కెమిలాయిడ్స్ గెస్ట్ హౌస్ వేదిక అశ్వారావుపేట లో జరిగే ఈ మహాసభకు అశ్వారావుపేట నియోజకవర్గంలోని ప్రింట్,ఎలక్ట్రానిక్,డిజిటల్ మీడియా జర్నలిస్టులందరూ ఐక్యంగా తరలిరావాలని,10 ప్రధాన డిమాండ్ల సాధన కోసం జరిగే ఈ హక్కుల మహాసభను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీజేఎంయు నాయకులు నియోజకవర్గ పాత్రికేయులు ఎన్ సుబ్బారావు,ది రాములు,టీ సత్యనారాయణ,ఎన్ హనుమంత్ మండల నాయకులు పాత్రికేయులు గంట వెంకటేశ్వర్లు,ఈసం విజయ్,గడ్డం వెంకటేష్,శేషు,రవి చంద్,రాము,నరసింహారావు మరియు వెంకటేష్ తుదితర పాత్రికేయులు పాల్గొన్నారు.



## ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -01(అక్షరం న్యూస్ )**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 10 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు బోధించేందుకు స్పెషల్ ఎడ్యుకేటర్ల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ మొండయ్య తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు అక్టోబర్ 3 నుంచి 10వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించాలని ఆయన సూచించారు. ఎంపికైన స్పెషల్ ఎడ్యుకేటర్లకు నెలకు రూ.16,500 వేతనం చెల్లించనున్నట్లు వెల్లడించారు.నియామకానికి సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, ఖాళీల వివరాలు తదితర పూర్తి సమాచారాన్ని సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంప్రదించి తెలుసుకోవాలని డీఈఓ సూచించారు

## జర్నలిస్టుల సమస్యలపై సమరశంఖం.. జిల్లా వ్యాప్తంగా తరలిరండి...

**సూర్యాపేట,టౌన్ అక్టోబర్ 1: అక్షరం న్యూస్:**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టీయూడబ్ల్యూజేఐజేయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం నిర్వహించే ధర్నాకు జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలిరావాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చలసాని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గాంధీ జయంతి సందర్భంగా ఎంజీ రోడ్డులోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన అనంతరం కొత్త బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేస్తామన్నారు.జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, ఆరోగ్య కార్డులు కల్పించాలని, బస్సు ప్రయాణ రాయితీని 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులను నియంత్రించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి బత్తుల మల్లికార్జున్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



## బీజేపీ ఎస్సీ మోర్చా పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :**




భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గాన్ని గురువారం ప్రకటించారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాంతి కిరణ్ ఆదేశాల మేరకు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శులుగా పెద్దపల్లికి చెందిన కుక్క వంశీ, ఎన్టీపీసీ రామగుండానికి చెందిన దబ్బెట కమలాకర్, కమాన్‌పూర్‌కు చెందిన మల్లారపు అరుణ్ కుమార్ నియమితులయ్యారు. ఉపాధ్యక్షులుగా బుషిపాక సంతోష్, దాసరి శ్రావణ్, చిలుక తిరుపతి, దుర్గం తిరుపతి, అన్నారపు సాయి మౌనిక, కనుకుంట్ల జోగేందర్‌లను నియమించారు.కార్యదర్శులుగా జనగామ శివ రామకృష్ణ, జంజర్ల శ్రీనివాస్, బూడిద తిరుపతి, జంగం పోషయ్య, పాసుల శివ, కల్లెపల్లి అంజి, బుంగ మహేష్, మొలుగూరి రవీందర్, డోలె అర్జయ్య, సకినాల కృష్ణలను ఎంపిక చేశారు. కోశాధికారిగా గంధం శంకర్, మీడియా ఇన్‌చార్జిగా గోషిక రమేష్, ఐటీ, సోషల్ మీడియా బాధ్యతలకు చిలుముల రజితను నియమించారు. కార్యవర్గ సభ్యులుగా గట్ట అంకయ్య, దాసరి రమ్య, కుమ్మరి మల్లేష్, చిలుముల సాగర్, కుక్క శ్రీనివాస్‌లను నియమించారు. నూతన కార్యవర్గం పార్టీ బలోపేతానికి, ఎస్సీ మోర్చా కార్యక్రమాలను జిల్లాలో విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని నాయకులు సూచించారు.

## సౌర విద్యుత్‌పై అవగాహన కల్పించడం అభినందనీయం

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:**



ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్తి బిజిలి యోజన పథకంతో ప్రజలకు కలిగే ప్రయోజనాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు.గురువారం పెద్దపల్లి డివిజన్ కార్యాలయంలో టీజీఎన్‌పీడీసీఎల్ ఆధ్వర్యంలో సౌర విద్యుత్ విక్రేతలతో కలిసి నిర్వహించిన సేవా సేతు శిబిరంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్తి బిజిలి యోజన పథకంపై ప్రచారం, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను వారాహి ఎనర్జీస్ మేనేజర్ బూడిద సతీష్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పథకం ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలు, సౌర విద్యుత్ వినియోగం, రాయితీలు తదితర అంశాలను కలెక్టర్‌కు వివరించారు. ప్రజలు సౌర విద్యుత్‌ను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో వారాహి ఎనర్జీస్ సేల్స్ మేనేజర్లు బడికెల సతీష్, కొండ వెంకటేష్, దాడి అనిల్ పాల్గొన్నారు.

## రామగుండం నియోజకవర్గం ప్రచార కమిటీ చైర్మన్‌గా నెలకంటి రాము

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నియోజకవర్గ ప్రచార కమిటీ చైర్మన్‌గా 38వ డివిజన్ కార్పొరేటర్ నెలకంటి రాము నియమితులయ్యారు. పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, డీసీసీ అధ్యక్షులు, రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్‌సింగ్, సేవాసమితి అధ్యక్షురాలు మనాలి ఠాగూర్,మాజీ అధ్యక్షులు బొంతల రాజేష్ చేతుల మీదుగా,నెలకంటి రాము నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని నెలకంటి రాము తెలిపారు.



## బొల్లం రామచందర్ కుటుంబానికి టెంట్ హౌస్ యజమానుల ఆర్థిక సాయం

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:**

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మాజీ టెంట్ హౌస్ యజమాని బొల్లం రామచందర్ కుటుంబానికి గోదావరిఖని టెంట్ హౌస్ అసోసియేషన్ అండగా నిలిచింది. గురువారం స్థానిక కాకతీయనగర్‌లోని రామచందర్ స్వగృహానికి వెళ్లిన టెంట్ హౌస్ యజమానులు కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం టెంట్ హౌస్ యజమానులు సమిష్టిగా స్వచ్ఛందంగా సమకూర్చిన రూ.27 వేల ఆర్థిక సహాయాన్ని రామచందర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ముఖ్య సలహాదారులు వేరుకొండ కోటేష్ గౌడ్, ఎండి అంకుస్, మాజీ అధ్యక్షుడు పంజ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ముష్క చంద్రమౌళి, మాజీ ఉపాధ్యక్షుడు మొగులోజు కృష్ణమాచారి, ఉపాధ్యక్షుడు బంక రాజేశం, కమిటీ సభ్యుడు కోట సంపత్, మాజీ సలహాదారు ఎనగంటి రాములు, మాజీ సంయుక్త కార్యదర్శి మునిగంటి చేరాలు, టెంట్ హౌస్ యజమానులు పాల్గొన్నారు.



# ఆర్జీ-1లో సెప్టెంబర్‌లో 3.55 లక్షల టన్నుల బొగ్గు రవాణా

## లక్ష్యానికి మించి 144 శాతం సాధన.. ఉత్పత్తి, కార్మిక సంక్షేమం, భద్రతకు ప్రాధాన్యం జీఎం డి. లలిత్ కుమార్

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సింగరేణి ఆర్జీ-1 ఏరియాలో సెప్టెంబర్ నెలలో నిర్దేశించిన లక్ష్యానికి మించి బొగ్గు రవాణా సాధించినట్లు ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి లలిత్ కుమార్ తెలిపారు. గురువారం ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన సెప్టెంబర్ నెలకు సంబంధించిన ఉత్పత్తి, రవాణా, కార్మిక సంక్షేమం, భద్రత, ఇతర కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. సెప్టెంబర్ నెలలో ఆర్జీ-1 ఏరియాకు మొత్తం 2,46,000 టన్నుల బొగ్గు రవాణా లక్ష్యం కాగా, 3,55,291 టన్నుల రవాణా చేసి 144 శాతం సాధించినట్లు తెలిపారు. జీడీకే-1,3 ఇంక్లైన్‌లో 17 వేల టన్నుల లక్ష్యానికి 11,210 టన్నులు, జీడీకే-2,2ఏ ఇంక్లైన్‌లో 20 వేల టన్నుల లక్ష్యానికి 14,537 టన్నులు రవాణా చేసినట్లు వివరించారు. జీడీకే-11 ఇంక్లైన్‌లో 19 వేల టన్నుల లక్ష్యానికి 29,410 టన్నులు, జీడీకే-సీఎం-2, 2ఏ, 5 గనుల్లో 1.90 లక్షల టన్నుల లక్ష్యానికి 3,00,134 టన్నుల రవాణా సాధించినట్లు తెలిపారు. అలాగే ఓవర్‌బర్డెన్ తొలగింపులో సెప్టెంబర్ నెలకు 15.70 లక్షల టన్నుల లక్ష్యానికి 15.56 లక్షల టన్నులు, అంటే 99 శాతం సాధించినట్లు జీఎం పేర్కొన్నారు. భద్రతకు అత్యంత ప్రాధాన్యంగనుల్లో ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని లలిత్ కుమార్ తెలిపారు. జీడీకే-1,3 ఇంక్లైన్‌లో 60 రోజుల భద్రతా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. గనుల్లో పైకప్పు భద్రత, కార్మికుల రక్షణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. కార్మిక సంక్షేమానికి చర్యలుకార్మికులు, వారి కుటుంబాలకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలను కూడా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గృహాలు, వైద్య సదుపాయాలు, పదవీ విరమణ ప్రయోజనాలు, కారుణ్య నియామకాలు తదితర అంశాలపై సెప్టెంబర్ నెలలో చేపట్టిన చర్యలను వివరించారు. కార్మికుల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అవసరమైన ప్రక్రియను పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. కార్మికుల పిల్లలకు, ఉద్యోగార్థులకు ప్రాధాన్యంకారుణ్య నియామకాల ప్రక్రియలో భాగంగా వైద్యపరమైన అనర్హతకు సంబంధించిన కేసులు, వారసులకు ఉద్యోగాలు, కేసుల



పరిశీలన, విజిలెన్స్ విభాగానికి పంపిన కేసులు, ఇంటర్వ్యూలకు సంబంధించిన వివరాలను జీఎం వెల్లడించారు. సెప్టెంబర్‌లో పలు కేసులను పరిష్కరించడంతో పాటు మరికొన్ని ప్రక్రియలో ఉన్నట్లు తెలిపారు. పలు కార్యక్రమాల నిర్వహణసెప్టెంబర్ నెలలో ఇంజినీర్స్ డే, చాకలి ఐలమ్మ జయంతి వంటి కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా గనుల పరిధిలో వివిధ అవగాహన కార్యక్రమాలు, ఉద్యోగుల శిక్షణ కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్మికులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఉత్పత్తి లక్ష్యాల సాధనతో పాటు భద్రతా ప్రమాణాలను పాటిస్తున్నట్లు జీఎం తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో, ఆర్జి. 1యస్. ఒ. టు జియం చంద్రశేఖర్ ఏరియా ఇంజనీర్ కాశీ విశ్వేశ్వర్ ఏజిఎం ఐఇడి ఆంజనేయులుపర్సనల్ మేనేర్ రెడ్డిమల్ల తిరుపతి డీజిఎం ఫైనాన్స్ ధనలక్ష్మి భాయి, డిజియం సివిల్ వరప్రసాద్ ఓసిపి పై ప్రాజెక్టు ఆఫీసర్ రమేష్, ఫారెస్ట్ ఆఫీసర్ కర్ణ అధికారులు సీనియర్ పిఓ శ్రావణ్ కుమార్, హనుమంతరావు,సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పోతుగల్ లో ఘనంగా 'స్వచ్ఛత హీ సేవ' కార్యక్రమం!

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -01(అక్షరం న్యూస్ )**

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అనే సందేశం తో గురువారం ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామం లో గ్రామ సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 17నుంచి అక్టోబర్ 17వరకు నిర్వహిస్తున్న ఈ మాస ఉత్సవాలలో భాగంగా గ్రామం లోని ప్రధాన కుడళ్ళ వద్ద పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారుగ్రామాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చి దిద్దే లక్ష్యం తో సాగిన ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ లచ్చాలు, అధికారులు పాల్గొన్నారు ప్రజా రవాణా కేంద్రాలకు వద్ద చెత్త ను తొలగిస్తూ పరిసరాల శుభ్రత ప్రాధాన్యత ను ప్రజలకు వివరించారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి పౌరిని బాధ్యత అని గుర్తు చేశారుప్రతి పౌరుడు తమ ఇల్లు చుట్టూ పక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యావంతమైన సమాజ నిర్మాణం లో బాగ స్వాములు కావాలని పిలుపు నిచ్చారు. అనంతరం మొక్కలు నాటారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పెద్ది గారి శ్రీనివాస్, ఎంపీడీఓ లచ్చాలు, ఎం పి ఓ,వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి,పంచాయతీ సిబ్బంది, ఏ ఎన్ ఎం లు పాల్గొన్నారు



# ఓటర్ల ఇళ్లకే బీఎల్‌ఓలు కార్యాలయాలకు పిలవొద్దు

**సూర్యాపేట,టౌన్ అక్టోబర్ 1: అక్షరం న్యూస్:**

ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్ఐఆర్2026 ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం ఎస్ఐఆర్2026, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పాల్గొన్నారు. సీఈఓ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లను కార్యాలయాలకు పిలిచి నోటీసులు ఇవ్వడం, పత్రాలు స్వీకరించడం చేయరాదన్నారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేసి, అవసరమైన పత్రాలను ఇంటి వద్దే స్వీకరించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఆన్‌లైన్‌లో విచారణ నిర్వహించాలని తెలిపారు. కొత్త ఓటరు నమోదు కోసం ఫారం-6 సమర్పించే సమయంలో డిక్లరేషన్ తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, నోటీసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

**గ్రాడ్యుయేట్ ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదును ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చేపట్టాలని సీఈఓ సూచించారు. వరంగల్, నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాల పరిధిలో 31.10.2023ను అర్హత తేదీగా పరిగణించి అర్హులైన గ్రాడ్యుయేట్లను ఓటర్లుగా నమోదు చేయాలని తెలిపారు. గతంలో నమోదైన వారు కూడా ప్రస్తుత ప్రక్రియలో మరోసారి నమోదు చేసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులతో సమీక్ష నిర్వహించి, బీఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లి పెండింగ్ నోటీసులు అందజేసి ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫారం-6, 7, 8 దరఖాస్తులను నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డీఆర్వో ప్రేమ్‌రాజు, ఎన్నికల విభాగం అధికారులు రాజేందర్‌రెడ్డి, భరత్, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్టర్ కార్మికులకు విడిఏ పెంపు.. తక్షణమే అమలు చేయాలి

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:**

రామగుండం ఎన్టీపీసీతో పాటు తెలంగాణ ప్రాజెక్టులో పనిచేస్తున్న కాంట్రాక్టర్ కార్మికులకు వేరియబుల్ డియర్నెస్ అలవెన్స్ (విడిఏ) పెరిగిందని రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షుడు ఎండీ యాకూబ్, ప్రధాన కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం వారు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. విడిఏ పెంపుతో కార్మికుల రోజువారీ వేతనాలు పెరిగాయని పేర్కొన్నారు. అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ.9 పెరిగి రూ.565, సెమీ స్కిల్డ్ కార్మికులకు రూ.11 పెరిగి రూ.661, స్కిల్డ్ కార్మికులకు రూ.13 పెరిగి రూ.794, హైస్కిల్డ్ కార్మికులకు రూ.15 పెరిగి రూ.933కు చేరినట్లు తెలిపారు. పెరిగిన నూతన వేతన రేట్లు అక్టోబర్ 1, 2026 నుంచి అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. ఎన్టీపీసీ యాజమాన్యం, కాంట్రాక్టర్లు ఒప్పందం ప్రకారం పెరిగిన విడిఏను అక్టోబర్ 1 నుంచే కాంట్రాక్టర్ కార్మికులందరికీ వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు.

# గాంధీ నగర్ లో ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన మనాలి ఠాకూర్

**జ్యోతినగర్, ఎన్టీపీసీ:**

50వ డివిజన్ గాంధీనగర్‌లో గురువారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్ ధూళికట్ట సతీష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మక్కాన్ సింగ్ సేవా సమితి చైర్‌పర్సన్ మనాలి ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై రేషన్ కార్డు కలిగిన కుటుంబాల్లోని మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం, ఆత్మగౌరవం కోసం ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. కార్పొరేటర్ సతీష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నాయకత్వంలో రామగుండంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



# పరిశుభ్రతే లక్ష్యంగా స్వచ్ఛత హీ సేవా

## జగన్నాథపురంలో శ్రమదానం చేసిన సర్పంచ్ కుంజా వినోద్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/అక్టోబర్ 1/ అక్షరం న్యూస్:**

పరిశుభ్రమైన గ్రామంతోనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని జగన్నాథపురం సర్పంచ్ కుంజా వినోద్ పేర్కొన్నారు. మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామ పంచాయతీలో గురువారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వయంగా చీపురు పట్టి శ్రమదానంలో పాల్గొన్నారు. పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్యాన్ని సామాజిక బాధ్యతగా గుర్తించాలని పిలుపునిచ్చారు. ఇళ్లు, వీధులు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్, కాంగ్రెస్ మండల బీఎల్ఏ కో-ఆర్డినేటర్ సురభి రాజేశ్, బీఎల్ఏ చేకుర్తి రామాచారి, బ్యాంకు సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.



# బాణం గుర్తుకే ఓటు వేయాలి టీడబ్ల్యూయూ అభ్యర్థులను గెలిపించాలి: అశ్వత్థామారెడ్డి

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ యూనియన్ ఎన్నికల నేపథ్యంలో గోదావరిఖని ఆర్టీసీ డిపో వద్ద గురువారం కాంగ్రెస్ పార్టీ అనుబంధ తెలంగాణ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడబ్ల్యూయూ నాయకులు ముస్తాక్ మహీనుద్దీన్, గ్యారేజ్ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి యూనియన్ జనరల్ సెక్రటరీ అశ్వత్థామారెడ్డి, మాజీ ఎంపీ వేణుగోపాలాచారి, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మాజీ గ్రేటర్ హైదరాబాద్ మేయర్ బొంతు రామ్మోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు గతంలో ఎదుర్కొన్న సమస్యలతో పాటు ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఇబ్బందుల పరిష్కారానికి యూనియన్ తరఫున కృషి చేస్తామని తెలిపారు. కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసే అంశంపై ఎన్నికల అనంతరం ప్రకటన ఉంటుందని పేర్కొన్నారు. అక్టోబర్ 9న జరిగే ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లో బాణం గుర్తుకు ఓటు వేసి టీడబ్ల్యూయూ అభ్యర్థులను గెలిపించాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూయూ కరీంనగర్ రీజియన్ నాయకులు కదారి అంజిరెడ్డి, వై.ఎస్.రెడ్డి, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ నాయకులు ఎం.రాజయ్యతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కార్మికులకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు



# 21వ డివిజన్‌లో ఘనంగా ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రారంభం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు 21వ డివిజన్ పరిధిలోని లక్ష్మీపురం, వీర్లపల్లి ప్రాథమిక పాఠశాలల్లో గురువారం ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి 21వ డివిజన్ కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్, డివిజన్ ఇన్‌చార్జి కొక్కిరాల శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వారు ఆప్యాయంగా ముచ్చటించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కూర్చొని అల్పాహారం, పాలు స్వీకరించారు. విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టిక విలువలతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడంతోపాటు పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు ఈ పథకం దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, బాలాజీ, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి పోషకాహారం కీలకం

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

: విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి నాణ్యమైన పౌష్టికాహారం ఎంతో అవసరమని రామగుండం ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. గురువారం రామగుండంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ఆయన ప్రారంభించారు. విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ పౌష్టికాహారం అందించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్యం, ఏకాగ్రత మెరుగుపడి చదువులో రాణించే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థుల ఆరోగ్యకరమైన ఎదుగుదల, పాఠశాలల్లో హాజరు శాతం పెంపు, విద్యపై ఆసక్తి పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ, మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



# పదవీ విరమణ పొందిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంతకు హెచ్ఎంఎస్ సత్కారం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టీపీసీ మహారత్న సంస్థలో దీర్ఘకాలం పాటు విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంతను హెచ్ఎంఎస్ నాయకులు గురువారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా సమంతకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించిన నాయకులు, ఆయన భవిష్యత్ జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఎన్టీపీసీ అభివృద్ధికి ఆయన అందించిన సేవలను కొనియాడుతూ, పదవీ విరమణ అనంతరం కూడా సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ నాయకులు సీహెచ్ ఉపేందర్, టీ అశోక్, వి శ్రీనివాస్ రెడ్డి, జి సత్యనారాయణ, జి తిరుపతి, కె రాజమొగిలి పాల్గొన్నారు.



# ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ ఎస్సైగా వెంకటస్వామి బాధ్యతల స్వీకరణ

**జ్యోతినగర్, ఎన్టీపీసీ:**

ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ నూతన ఎస్సైగా బి. వెంకటస్వామి గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు అంతర్గాం పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించిన ఆయన బదిలీపై ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. గురువారం తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించిన అనంతరం రామగుండం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణకుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్సై వెంకటస్వామి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు శాయశక్తులా కృషి చేస్తానన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.కాగా ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ రెండో ఎస్సైగా స్రవంతి కూడా గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు



# వీర్లపల్లిలో ఆర్ఎఫ్‌సీఎల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :**

రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా గురువారం 21వ డివిజన్ పరిధిలోని వీర్లపల్లి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు, నగర మేయర్ మహంకాళి స్వామి సూచనతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.స్థానిక కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్, డివిజన్ ఇన్‌చార్జి కొక్కిరాల శ్రీనివాస్ శిబిరాన్ని ప్రారంభించారు. ఆర్ఎఫ్‌సీఎల్ వైద్య బృందం గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సమస్యలపై వైద్య సలహాలు అందించింది. అవసరమైన వారికి మందులు, ప్రథమ చికిత్స పెట్టెలను పంపిణీ చేశారు.గ్రామంలోని మహిళలు, వృద్ధులు సహా ప్రజలు అధిక సంఖ్యలో వైద్య శిబిరానికి హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు. పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్యం, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్ఎఫ్‌సీఎల్ ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపడతామని నిర్వాహకులు తెలిపారు. వీర్లపల్లి గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించిన ఆర్ఎఫ్‌సీఎల్ యాజమాన్యానికి స్థానిక ప్రజాప్రతినిధులు



అభినందనలు తెలిపారు.

# కొత్తకొండ-ధర్మారం రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి



- ప్రమాదాలకు నిలయంగా మారిన ప్రధాన రహదారి..
- అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలి..
- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్..

**హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ అక్టోబర్ 01/అక్షరం న్యూస్:-**

కొత్తకొండ నుంచి ధర్మారం, మల్లంపల్లి వైపు వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారిందని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి సమస్యపై గత ఐదారేళ్లుగా పత్రికల ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

**గుంతలమయంగా రహదారి..**

కొత్తకొండ గాంధీ విగ్రహం నుంచి మల్లంపల్లి రోడ్డు వరకు పలుచోట్ల కంకర తేలిపోయి భారీ గుంతలు ఏర్పడ్డాయని తెలిపారు. వర్షం పడితే రహదారి బురదమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ముఖ్యంగా నర్సరీ ప్రాంతంలో రహదారి పరిస్థితి మరింత దయనీయంగా ఉందన్నారు.

**కల్వర్టుల వద్ద పొంచి ఉన్న ప్రమాదం**

స్మశానవాటిక సమీపంలోని కల్వర్టు వద్ద భారీ గుంత ఏర్పడిందని ప్రకాష్ పేర్కొన్నారు. దూడల కనకయ్య బావి మూలమలుపు వద్ద ఉన్న కల్వర్టు పక్కన రోడ్డు కింద నుంచి సుమారు ఒక గజం మేర మట్టి కొట్టుకుపోయి గుల్లబారిందన్నారు. లోడుతో వెళ్లే ట్రాక్టర్లు లారీలు ప్రయాణిస్తే రోడ్డు కుంగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

**బ్రిడ్జి పరిస్థితి ప్రమాదకరం**

ధర్మారం రోడ్డులోని బ్రిడ్జిపై సలాకలు బయటకు తేలి ఉండటంతో పరిస్థితి ప్రమాదకరంగా మారిందన్నారు. బ్రిడ్జికి ఇరువైపులా నాణ్యతలేని ఇటుకల దిమ్మెలు ఏర్పాటు చేసి వదిలేయడంతో ఇప్పటివరకు సుమారు ఏడు నుంచి ఎనిమిది కార్లు వాటిని ఢీకొని అదుపుతప్పిన ఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు.

**శాశ్వత పరిష్కారం చూపాలి**



నామమాత్రపు ప్యాచ్‌వర్క్‌లతో సమస్యను పరిష్కరించినట్లు కాకుండా అధికారులు క్షేత్రస్థాయిలో రహదారి పరిస్థితిని పరిశీలించి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని చెప్యాల ప్రకాష్ డిమాండ్ చేశారు. బ్రిడ్జికి కాంక్రీట్ సలాకలతో పటిష్టమైన రక్షణ గోడలు నిర్మించాలని కల్వర్టుల వద్ద ప్రమాదకరంగా మారిన గుంతలను పూడ్చి రహదారిని పునరుద్ధరించాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే పనులు ప్రారంభించకపోతే రాకపోకలు స్తంభించే పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. ప్రజల భద్రత దృష్ట్యా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# విద్యార్థుల ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతో ముఖ్యం

**ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :**

విద్యార్థుల ఆరోగ్యకరమైన ఎదుగుదలతో పాటు చదువుపై ఏకాగ్రత పెరగడానికి పౌష్టికాహారం ఎంతో అవసరమని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. గురువారం గోదావరిఖనిలోని జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేసిన ఎమ్మెల్యే వారితో ముచ్చటించారు. నాణ్యమైన, పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించడం వల్ల విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు, పాఠశాలల్లో హాజరు శాతం పెరగడం, చదువుపై ఆసక్తి, ఏకాగ్రత పెరగడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం కూడా అవసరమని పేర్కొన్నారు.విద్యార్థుల ఆరోగ్యకరమైన ఎదుగుదల, విద్యాభ్యాసంలో మెరుగైన ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్, రామగుండం మున్సిపల్ కమిషనర్ జే అరుణ శ్రీ, మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# హారిణి హత్య కేసు ను ఛేదించిన పోలీసులు

- నిందితుడు పవన్ కుమార్ అరెస్ట్
- వివరాలు వెల్లడిస్తున్న కొత్తగూడెం - డీఎస్పీ ఆదినారాయణ

**భద్రాద్రి కొత్తగూడెం/జూలూరుపాడు/ అక్టోబర్01/అక్షరం**

మండలంలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన బీఎస్సీ నర్సింగ్ విద్యార్థిని హరిణి (18) మృతి కేసులో నిందితుడిని జూలూరుపాడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ 2026 సెప్టెంబర్ 22వ తేదీ మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల ప్రాంతంలో హరిణి ఇంటి వద్ద మృతి చెంది ఉండగా,ఆమె తల్లి రాజేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జూలూరుపాడు పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 155/2026 కింద తొలుత బి ఎన్ ఎస్ సెక్షన్ 194 ప్రకారం కేసు నమోదు చేశారు అనంతరం మృతదేహానికి నిర్వహించిన పోస్టుమార్టం నివేదిక ఆధారంగా హరిణి మెడకు వైర్ బిగించి హత్య చేసినట్లు నిర్ధారణ కావడంతో అట్టి కేసును బి ఎన్ ఎస్ సెక్షన్ 103(1) కింద హత్య కేసుగా మార్చి. ఈ కేసులో అనుమానితుడిగా ఉన్న దేవరకొండ పవన్‌కుమార్ (22),తండ్రి రాంబాబు, హమాలీ, వెంగన్నపాలెం ఎస్సీ కాలనీ, జూలూరుపాడు మండలం అప్పటి నుంచి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.నిందితుడి ఆచూకీ పై విశ్వసనీయ సమాచారం అందడంతో పోలీసులు అతడిని సీతారామ ప్రాజెక్టు కాలువ సమీపంలో అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. నేరం అనంతరం నిందితుడు ఉపయోగించినట్లు చెబుతున్న గ్లామర్ బైక్ (టీూ28+9583)ను ఎవరికీ కనిపించని ప్రదేశంలో దాచినట్లు, అనంతరం ఆ బైక్‌ను తీసుకుని వెళ్లి పని చేసుకుంటూ జీవించేందుకు ప్రయత్నించిన సమయంలో పోలీసులు పట్టుకున్నట్లు పేర్కొన్నారు. నిందితుడి వద్ద నుంచి ఒక బైక్, రెండు మొబైల్ ఫోన్లు (ఒకటి మృతురాలిదిగా, మరొకటి నిందితుడిదిగా), బైక్ గేర్ వైర్, నిందితుడి షర్ట్ తదితరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, ఎస్సై జినీత్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులపై పని ఒత్తిడి తగ్గించాలి

**పెండింగ్ డీఏలు విడుదల చేసి పీఆర్సీ ప్రకటించాలి**

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:**

ఉపాధ్యాయులపై పని ఒత్తిడిని తగ్గించి, వివిధ రకాల నివేదికల పేరుతో అదనపు భారం మోపకుండా చర్యలు తీసుకోవాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) నాయకులు డిమాండ్ చేశారు. డీటీఎఫ్ రామగుండం మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బి.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులపై పని ఒత్తిడి రోజురోజుకూ పెరుగుతోందని అన్నారు. బోధనపై దృష్టి సారించాల్సిన ఉపాధ్యాయులు వివిధ రకాల నివేదికలు, ఇతర పనులతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఉపాధ్యాయులపై అదనపు పనిభారాన్ని తగ్గించి, విద్యాబోధనకు అనుకూలమైన వాతావరణం కల్పించాలని కోరారు. డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి.సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ వేతన సవరణ సంఘం (పీఆర్సీ) గడువు ముగిసి 39 నెలలు పూర్తయినా కొత్త పీఆర్సీని ప్రకటించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే పీఆర్సీని ప్రకటించి, పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2003లో నియమితులైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని, కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సీపీఎస్) రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ మండల అధ్యక్షుడు ఉమామహేశ్వర్, మండల ప్రధాన కార్యదర్శి రమేష్, కమిటీ సభ్యులు కిరణ్, వెంకటరాజం తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఇబ్బందులు లేకుండా భూ రీసర్వే నిర్వహించాలి





**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :**

భూ రీసర్వేలో భాగంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ హర్ష గురువారం ఆకెనపల్లి గ్రామాన్ని సందర్శించి కొనసాగుతున్న భూ సర్వే ప్రక్రియను పరిశీలించారు. సర్వే జరుగుతున్న తీరును, అధికారులు చేపడుతున్న చర్యలను పరిశీలించిన కలెక్టర్.. భూ రీసర్వే సందర్భంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ సర్వే నిర్వహించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రైతుల భూముల హద్దులు, రికార్డుల్లో ఉన్న వివరాలు, క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి ఎలాంటి వ్యత్యాసాలు ఉన్నా వాటిని నిబంధనల ప్రకారం పరిష్కరించాలని సూచించారు. సర్వే ప్రక్రియలో రైతుల సందేహాలను నివృత్తి చేస్తూ, వారి సమక్షంలోనే అవసరమైన వివరాలను పరిశీలించాలని అధికారులకు సూచించినట్లు తెలిసింది. భూ రీసర్వే ద్వారా భూముల హద్దులు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలకు సంబంధించి క్షేత్రస్థాయి సమాచారాన్ని పక్కాగా నమోదు చేయడంతో భవిష్యత్తులో భూ వివాదాలు తగ్గే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో అధికారులు సర్వే ప్రక్రియను సమన్వయంతో, పారదర్శకంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాదె స్రవంతి-సుధాకర్, తహసీల్దార్ ప్రసాద్, సర్వేయర్ లలిత, ఆర్ఐ రమేష్, జీపీవో శ్రీనివాస్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కళాభవన్ నిర్మాణానికి రెండు ఎకరాల స్థలం మంజూరు చేస్తాం





**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ :**

కళాకారుల ప్రదర్శనలకు వేదికగా నిలిచే కళాభవన్ నిర్మాణం కోసం పెద్దపల్లి జిల్లా దేవునిపల్లిలో ప్రభుత్వం ద్వారా రెండు ఎకరాల స్థలాన్ని మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు హామీ ఇచ్చారు. కళాకారులను ప్రోత్సహించడంతో పాటు జానపద కళల పరిరక్షణకు ప్రభుత్వం, సమాజం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. తారా ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో పెద్దపల్లి, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల జానపద కళాకారుల ఆత్మీయ సమ్మేళనం గురువారం పెద్దపల్లి జిల్లా దేవునిపల్లిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ప్రాంగణంలో నిర్వహించారు. కార్యక్రమానికి తారా ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు సంకె రాజేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ జానపద కళలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తరతరాలుగా కొనసాగుతున్న జానపద కళలను కాపాడుకోవడంతో పాటు భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నిత్య జీవితంలో పెరుగుతున్న పని ఒత్తిడి, ఆందోళనల కారణంగా ఎంతోమంది అనారోగ్యానికి గురవుతున్నారని, అలాంటి పరిస్థితుల్లో కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలకు మానసిక ప్రశాంతతను అందిస్తాయని పేర్కొన్నారు. కళాకారులు తమ ప్రతిభతో ప్రజలకు వినోదాన్ని అందించడమే కాకుండా సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని విజయ రమణారావు అన్నారు. జానపద కళలకు తగిన గుర్తింపు, గౌరవం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కళాకారులకు శిక్షణ ఇచ్చేందుకు జానపద అకాడమీ, జానపద విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కళాకారుల ప్రదర్శనలకు శాశ్వత వేదికగా కళాభవన్ నిర్మాణం ఎంతో అవసరమని, ఇందుకోసం దేవునిపల్లిలో రెండు ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించి తారా ఆర్ట్స్ అకాడమీ తరఫున వినతిపత్రం సమర్పించాలని, గ్రామపంచాయతీలో తీర్మానం చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. అవసరమైన స్థల కేటాయింపు ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులతో మాట్లాడుతానని తెలిపారు. అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు సంకె రాజేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో జానపద కళాకారులకు శిక్షణ, ప్రదర్శనలకు మరిన్ని అవకాశాలు కల్పించాలని కోరారు. జానపద కళల అభివృద్ధికి జానపద అకాడమీ, జానపద విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడంతో పాటు కళాకారుల ప్రదర్శనల కోసం కళాభవన్ నిర్మించాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో కళాకారులు ప్రదర్శించిన జానపద కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం పాల్గొన్న కళాకారులందరినీ శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీల సర్పంచులు రేఖ, ఆరె సంతోష్, గుర్రపు అంజయ్య, రమేష్, అంజి నాయక్, రోజారాణి, ఈవో ముద్దసాని సాయి శంకర్, ఆధ్యాత్మిక గురువులు రఘోత్తమాచార్యులు, ఈలపంటి రాఘవేంద్ర రాజు, సీఐ ప్రవీణ్, తారా అకాడమీ సలహాదారు కే. స్వామి, జిల్లా అధ్యక్షుడు జంగిలి లచ్చన్న, సీనియర్ కళాకారులు దామెర శంకర్, చిత్ర దర్శకుడు నరేష్ వర్మ, చల్లా ప్రవీణ్, పెద్దుల శ్రీనివాస్, మేజిక్ రాజా, చంద్రపాల్, గజెల్లి రాజలింగు, బొల్ల కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు తీయాలి ఎన్టిపిసి కి పంపాలి

- భద్రతతో లక్ష్యాలు సాధించాలి ,, అధిక వర్షాలతో ఉత్పత్తి ఆటంకం
- అర్జీ-3 జిఎం సుంకరి మధుసూదన్
- సెప్టెంబర్ నెలలో ఆర్జీ-3 ఏరియాలో 65 శాతం బొగ్గు ఉత్పత్తి
- అడ్రియాల ప్రాజెక్టులో లక్ష్యానికి చేరువగా బొగ్గు ఉత్పత్తి




**రామగిరి, పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 1 (అక్షరం న్యూస్):**

సింగరేణి కార్మికులు, అధికారులు ఈ మూడు నాలుగు నెలల్లో అధిక బొగ్గు ఉత్పత్తి చేయాలి ఎన్టిపిసి పంపాలి అనే నినాదంతో పనిచేయాలని అర్జీ-3 జిఎం సుంకరి మధుసూదన్ అన్నారు.. గురువారం జీఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఎస్‌వోటు జీఎం బండి సత్యనారాయణతో కలిసి సెప్టెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించారు. ఆర్జీ-3 ఏరియాలో 1.50 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిజీఎం సుంకర మధుసూదన్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ నెలలో ఆర్జీ-3 ఏరియాకు 2.30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం నిర్దేశించగా, 1.50 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. ఇది నిర్దేశిత లక్ష్యంలో 65 శాతమని పేర్కొన్నారు. కంపెనీ షావల్స్ ద్వారా 8 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్‌బర్డెన్ (ఓబీ) మట్టి తొలగింపు లక్ష్యానికి గాను 7.42 లక్షల క్యూబిక్ మీటర్లు, అంటే 93 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు వివరించారు. అలాగే ఆఫ్‌లోడింగ్ విభాగంలో 13 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగింపు లక్ష్యానికి గాను 9.84 లక్షల క్యూబిక్ మీటర్లు, అంటే 76 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. సెప్టెంబర్ నెలలో మొత్తం 3.67 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసినట్లు వెల్లడించారు. ఓసీపీల వారీగా ఉత్పత్తి వివరాలు. గనుల వారీగా ఉత్పత్తి వివరాలను వెల్లడిస్తూ.. ఓసీపీ-1 గనిలో 30 వేల టన్నుల లక్ష్యానికి గాను 60 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. ఓసీపీ-2 గనిలో 2 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 90 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగినట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ నెలలో అధిక వర్షాలు కురవడంతో బొగ్గు ఉత్పత్తిపై ప్రభావం పడిందని జీఎం వివరించారు. భవిష్యత్తులో నిర్దేశించిన ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను సాధించేందుకు అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ, భద్రతా ప్రమాణాలను పాటిస్తూ సింగరేణి సంస్థ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కోరారు. అడ్రియాల ప్రాజెక్టులో 14,224 టన్నుల ఉత్పత్తి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఎస్‌వోటు జీఎం బండి సత్యనారాయణ మాట్లాడుతూ.. సెప్టెంబర్ నెలలో అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టుకు 15,300 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం నిర్దేశించగా, 14,224 టన్నుల ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. నిర్దేశిత లక్ష్యంలో సుమారు 93 శాతం సాధించినట్లు వివరించారు. ప్రాజెక్టులో నాలుగో ప్యానెల్ తయారీ పనులు కొనసాగుతున్నాయని, త్వరలోనే వాటిని పూర్తి చేసి ఉత్పత్తిని మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగులు విధులకు గైర్హాజరు కాకుండా క్రమం తప్పకుండా హాజరై తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. భద్రతకు ప్రాధాన్యమిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్‌వోటు జీఎం ఎం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, ఐఈ డీజీఎం బి.టి.మురళీకృష్ణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ ఎం.డి.ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వద్దు.. ప్రకృతే ముద్దు

## - ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం

- ప్రకృతి కోసం విద్యార్థుల పర్యావరణ యాత్ర

**సూర్యాపేట /నేరేడుచర్ల, అక్టోబర్ 1: అక్షరం న్యూస్:**

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణహిత జీవన విధానాన్ని అలవర్చుకోవాలని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎకో క్లబ్, యువ భూదూతల విద్యార్థులు పిలుపునిచ్చారు. ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు నేతృత్వంలో గురువారం నేరేడుచర్ల పట్టణంలో పర్యావరణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో "ప్లాస్టిక్ వాడకం తగ్గిద్దాం.. ప్రకృతిని కాపాడుదాం", "నేటి మన అలవాట్లే.. రేపటి మన భవిష్యత్తు", "ప్లాస్టిక్ సంచులు వద్దు.. వస్త్ర సంచులే ముద్దు" అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, స్థానిక కౌన్సిలర్ ఇంజమూరి శ్రీకాంత్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు, ప్రజల్లో బాధ్యత పెంపొందించేందుకు ఎకో క్లబ్, యువ భూదూతల ఆధ్వర్యంలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జల సంరక్షణ, ప్లాస్టిక్ నివారణ, మొక్కలు నాటడం, వాటి సంరక్షణ, జీవవైవిధ్య పరిరక్షణ, ప్రకృతి వనరుల పొదుపుపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. పాఠశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా సాగింది. విద్యార్థుల పర్యావరణ నినాదాలతో పట్టణంలో చైతన్యం వెల్లివిరిసింది. కార్యక్రమంలో ఎకో క్లబ్ ఇన్‌చార్జి ఎం. జానకిరాములు, యువ భూదూతల ఇన్‌చార్జి పీడీ ఎం. యాదగిరి, ఉపాధ్యాయులు కె. శ్రీనివాస్‌రెడ్డి, కె. శ్రీనివాసరావు, ఎం. వినోద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## జర్నలిస్టుల హక్కుల సాధనకై నేడు టీయూడబ్ల్యూజే ఆద్వర్యంలో నిరసన

టీయుడబ్ల్యూజె (ఐజెయు)భద్రాద్రి జిల్లా కమిటీ సభ్యులు మోదుగు ప్రభాకర్

**భద్రాద్రి కొత్తగూడెం/జూలూరుపాడు/అక్టోబర్01/అక్షరం న్యూస్:**



జర్నలిస్టుల హక్కుల సాధన కోసం టీయు డబ్ల్యూజె (ఐజెయు) ఆధ్వర్యంలో నిర్వహించే నిరసనలో జర్నలిస్టు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా కమిటీ సభ్యులు మోదుగు ప్రభాకర్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మోదుగు ప్రభాకర్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఐజెయు సంఘం జాతీయ కమిటీ పిలుపు మేరకు జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమ కార్యాచరణ తీసుకున్నట్లు వెల్లడించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 2వ తేదీ ఉదయం 11 గంటలకు జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంతో పాటు భద్రాచలం,పినపాక,ఇల్లందు నియోజక కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. జర్నలిస్టుల సంక్షేమం,హక్కులు,రక్షణ, వృత్తిపరమైన సమస్యల పరిష్కారం కోసం ఐజెయు గళాన్ని బలంగా వినిపించాల్సిన అవసరం తలెత్తిందన్నారు. డిమాండ్ల సాధనకు జర్నలిస్టుల ఐక్యతతో ముందుకు కదలాలని మోదుగు ప్రభాకర్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని టీయుడబ్ల్యూజె సభ్యులు తమ తమ కేంద్రాల్లో జరిగే నిరసనలో పాల్గొని జర్నలిస్టుల సత్తా చాటాలన్నారు. అక్టోబర్ 2 తేదీ ఉదయం 11 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంతోపాటు భద్రాచలం,మణుగూరు,ఇల్లందు నియోజకవర్గం కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. మన హక్కులు,భవిష్యత్తు,వృత్తి గౌరవం కోసం టీయుడబ్ల్యూజె నిర్వహించే నిరసనలో అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. జర్నలిస్టుల ఐక్యత ఉద్యమానికి బలమని,హక్కుల సాధనే లక్ష్యంగా యూనియా నేషనల్ కౌన్సిల్ సభ్యులు కమిటీ సభ్యులు బివి రమణారెడ్డి,భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు,జాగు వెంకటరత్నం,జిల్లా కార్యదర్శ జునుమల రమేష్ ఆద్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జర్నలిస్టులకు మోదుగు ప్రభాకర్ పిలుపునిచ్చారు.

## వయోవృద్ధుల సేవలకు గుర్తింపుగా నూనె రాజేశంకు ఘన సన్మానం

- శాలువా, మెమొంటోతో సత్కరించిన జిల్లా అధికారులు

**రామగిరి, పెద్దపల్లి జిల్లా,అక్టోబర్ 01 (అక్షరం న్యూస్):**

జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 1న పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన వయోవృద్ధుల సమావేశంలో సామాజిక కార్యకర్త, సాహితీవేత్త, కవి, రచయిత, సీనియర్ సిటిజన్ ఆర్గనైజింగ్ సభ్యుడు నూనె రాజేశంను ఘనంగా సన్మానించారు. సమాజానికి ఆయన అందిస్తున్న సేవలను గుర్తించి, ఆయన సేవలను పరిగణనలోకి తీసుకొని శాలువా, మెమొంటో అందజేసి అభినందించారు. సామాజిక సేవతో పాటు సాహిత్య రంగంలోనూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న నూనె రాజేశం వయోవృద్ధుల సంక్షేమం, సామాజిక చైతన్యం కోసం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా అధికారులు గుర్తించారు. సమాజానికి సేవలందించే వారిని ప్రోత్సహించడం, వారి సేవలను గుర్తించి గౌరవించడం అభినందనీయమని ఈ కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీపీ రాంరెడ్డి, జిల్లా జడ్జి శ్రీనిజ, జిల్లా వైద్యాధికారి పవిత్ర, రిటైర్డ్ డీపీఆర్వో వీర బుచ్చయ్య, పీటీ స్వామి, సూపరింటెండెంట్ కొట్టే రాజయ్య, ఫీల్డ్ ఆఫీసర్ సుమలత తదితరులు పాల్గొన్నారు. నూనె రాజేశంతో పాటు వివిధ రంగాల్లో సేవలందించిన పలువురు వయోవృద్ధులను కూడా ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు.



## గువ్వల రామిరెడ్డికి నివాళులర్పించిన నాయకులు..



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 1 (అక్షరం న్యూస్)
తల్లాడకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గువ్వల రామిరెడ్డి ఇటీవల మృతి చెందారు. గురువారం ఆయన దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో నాయకులు బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకట లాల్, కాంగ్రెస్ నాయకులు పొన్నం కృష్ణయ్య, బీఆర్ఎస్ నాయకులు కొమ్మినేని శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

## జమ్మికుంట పత్తి మార్కెట్‌కు మూడు రోజుల వరుస సెలవులు

- **వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం**



కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 01/అక్షరం న్యూస్:
జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డుకు అక్టోబర్ 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు వరుసగా మూడు రోజుల పాటు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న--సదానందం తెలిపారు.అక్టోబర్ 2వ తేదీ శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మార్కెట్‌కు సెలవు ఉంటుందని, అక్టోబర్ 3వ తేదీ శనివారం వారాంతపు సెలవు, అక్టోబర్ 4వ తేదీ ఆదివారం సాధారణ సెలవు కారణంగా మార్కెట్ యార్డు మూసి ఉంటుందని పేర్కొన్నారు.ఈ మూడు రోజుల పాటు మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్లు, విక్రయాలు నిర్వహించబడవని తెలిపారు. ఈ విషయాన్ని పత్తి రైతులు, అడ్తి వ్యాపారులు, పత్తి కొనుగోలు వ్యాపారులు, గుమస్తాలు, హమాలీలు, దడవాయి కార్మికులు, ట్రాక్టర్, ట్రాలీ డ్రైవర్లు గమనించాలని మార్కెట్ కమిటీ సూచించింది.తిరిగి అక్టోబర్ 5వ తేదీ సోమవారం నుంచి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్లు, మార్కెట్ కార్యకలాపాలు యథావిధిగా ప్రారంభమవుతాయని చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న--సదానందం తెలిపారు.

## కాంగ్రెస్ నేత గోపిశెట్టి వెంకటేశ్వర్లును పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి..



ఖమ్మం/తల్లాడ టౌన్ అక్టోబర్ 1 (అక్షరం న్యూస్)
తల్లాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గోపిశెట్టి వెంకటేశ్వర్లును రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మాజీ టీజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు పరామర్శించారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయననుమంత్రి పొంగులేటి పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గోపిశెట్టి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి యోగా క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ తల్లాడ పట్టణ అధ్యక్షులు, నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డిని పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొర్రా రాజశేఖర్,వైరా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సుతకాని జైపాల్,తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# హుజురాబాద్‌లో హత్య కేసు ఛేదింపు.. నలుగురు అరెస్ట్

- **మరో ఐదుగురు నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు**

కరీంనగర్/హుజురాబాద్/అక్టోబర్ 01/అక్షరం న్యూస్: హుజురాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దపాపయ్యపల్లి గ్రామ శివారులో ఎస్.ఆర్.ఎస్.పీ. కాలువ వద్ద సెప్టెంబర్ 27 రాత్రి జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేయగా, మరో ఐదుగురు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.పోలీసుల వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 28 ఉదయం అందిన సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా, ఎస్.ఆర్.ఎస్.పీ. కాలువలో మృతదేహం లభించింది. మృతుడిని కమలాపూర్ మండలం ఉప్పల్‌పల్లి గ్రామానికి చెందిన వడిగే రాకేష్ (30)గా గుర్తించారు. మృతుడి తల్లి వడిగే దేవక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా క్లూస్ టీమ్ సహాయంతో సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఫొటోలు, ఇతర ఆధారాలను సేకరించారు. మృతదేహంపై పంచనామా, ఇన్‌క్వెస్ట్ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రత్యక్ష, పరోక్ష సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేయడంతో పాటు అనుమానితుల కాల్ డీటెయిల్స్ తదితర సమాచారాన్ని సేకరించారు.పోలీసుల దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం.. మృతుడు రాకేష్, ప్రధాన నిందితుడు అమరగొండ ప్రశాంత్ ఒకే గ్రామానికి చెందినవారు. రాకేష్‌కు ప్రశాంత్ భార్యతో వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతో గతంలో ఇద్దరి మధ్య వివాదాలు చోటుచేసుకున్నాయని, గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీ కూడా జరిగినట్లు పోలీసులు తెలిపారు. అయినప్పటికీ పాత కక్షలు కొనసాగడంతో రాకేష్‌ను హత్య చేయాలని ప్రశాంత్ నిర్ణయించుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు పోలీసులు పేర్కొన్నారు.ఈ క్రమంలో గతంలో తన వద్ద డ్రైవర్‌గా పనిచేసిన రాజ్‌కుమార్‌ను సంప్రదించి హత్యకు సహకరించాలని కోరగా అతను అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం రిత్విక్, తుమ్మల అఖిల్, టి. అఖిల్, రాహుల్, బి. చందు, బి. అజయ్, గణేష్‌లతో కలిసి హత్యకు పథకం రూపొందించినట్లు వెల్లడైంది. పథకంలో భాగంగా కొందరికి డబ్బులు ఇస్తామని ఒప్పందం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.పథకం ప్రకారం రాజ్‌కుమార్ మృతుడు రాకేష్‌తో పరిచయం పెంచుకుని ఎల్కతుర్తికి రప్పించినట్లు, సెప్టెంబర్ 27న అక్కడి నుంచి రాకేష్‌ను హుజురాబాద్‌కు తీసుకువచ్చి మద్యం సేవించిన అనంతరం పెద్దపాపయ్యపల్లి శివారులోని ఎస్.ఆర్.ఎస్.పీ. కాలువ వద్దకు తీసుకెళ్లినట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. అక్కడికి ప్రశాంత్‌తో పాటు ఇతర నిందితులు చేరుకుని, రాకేష్ తప్పించుకునేందుకు ప్రయత్నించగా కత్తులతో దాడి చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడిలో ప్రశాంత్ గొంతుపై కత్తితో దాడి చేయడంతో తీవ్ర గాయాలై రాకేష్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం మృతదేహాన్ని కాలువలో పడవేసి నిందితులు అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు వెల్లడించారు.అక్టోబర్ 1న ఎల్కతుర్తి గ్రామంలోని ఓ అద్దె ఇంట్లో నిందితులు ఉన్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకుని ప్రధాన నిందితుడు అమరగొండ ప్రశాంత్, రాజ్‌కుమార్, అమరగుండ రిత్విక్, తుమ్మల అఖిల్‌లను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నేరానికి సంబంధించిన వివరాలు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు.నిందితుల వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన కత్తులు, రెండు ద్విచక్ర వాహనాలు, మొబైల్ ఫోన్లు తదితర వస్తువులను పంచుల సమక్షంలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం, ఇతర దర్యాప్తు ప్రక్రియలను ఈ-సాక్ష్య ద్వారా వీడియో రికార్డు చేసినట్లు తెలిపారు.కేసులో ా5 టి. అఖిల్,ా6 రాహుల్,ా7 బి. చందు,ా8 బి. అజయ్,ా9 గణేష్‌లు ప్రస్తుతం పరారీలో ఉన్నారని, వారి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు. అరెస్ట్ చేసిన నిందితులకు అరెస్ట్‌కు సంబంధించిన కారణాలు, వివరాలను చట్టప్రకారం వారికి, వారి బంధువులకు తెలియజేసి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం న్యాయస్థానం ఎదుట హాజరుపరిచినట్లు పోలీసులు పేర్కొన్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.కావాలంటే దీనికి మరింత ఆకట్టుకునే 5 పత్రికా శీర్షికలు కూడా తయారు చేసి ఇవ్వగలను.

### ఇందిరమ్మ కాలనీలో ఆలయాలకు వెళ్లే

## మార్గం పైపులు, బతుకమ్మ పండుగ కోసం మోరాం పనులు..






- **ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ల చొరవతో సమస్యకు పరిష్కారం..**
- **గ్రామ ప్రజల తరుపున కృతజ్ఞలు తెలియజేసిన గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ శివపటేల్.**

వరంగల్ జిల్లా / వరంగల్ టౌన్ / అక్టోబర్ 1 / అక్షరం న్యూస్–:
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని ఎనుమాముల ఇందిరమ్మ కాలనీ ఫేజ్–1లో శివాలయం, హనుమాన్ ఆలయాలకు వెళ్లే మార్గం వర్షాల కారణంగా బురదమయంగా మారి భక్తులు, స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని అభివృద్ధి కమిటీ చైర్మన్ కుంభం శివపటేల్ గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ దృష్టికి తీసుకెళ్లారు...సమస్యపై వారు సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత సిబ్బందితో మాట్లాడి, నేడు జేసీబీ, ట్రాక్టర్ సహాయంతో ఆలయాలకు వెళ్లే మార్గంలో పైపులు ఏర్పాటు చేసి, మోరాం మట్టి పోసి రహదారిని సరిచేయించారు.అలాగే రానున్న బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు, స్థానిక ప్రజలు ఇబ్బందులు లేకుండా ఆలయాలు మరియు పండుగ ప్రాంగణానికి చేరుకునేలా మార్గాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.సమస్యను వెంటనే పరిష్కరించేందుకు స్పందించిన ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు కి, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ కి ఇందిరమ్మ కాలనీ ఫేజ్–1 ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు....ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గొలుసుల సంతోష్, ప్రధాన కార్యదర్శి నర్సింగోజు నరేంద్ర చారి, ప్రచార కార్యదర్శి యాకాంబ్ర చారి, ముఖ్య సలహాదారు కొంగ కేదారి, కార్యదర్శి బింగి రమేష్ కాలనీ వాసులు బిల్ల సందీప్, ఊరుగొండ రవీందర్, కందుల రామస్వామి, కెలోజు వీరేష్ , కలకోటీ రాజయ్య, మేస్త్రీ రాజయ్య, సమ్మక్క, తో పాటు తదితరులు పాల్గొన్నరూ.




## టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడిగా బాల్నే

జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) అక్టోబరు 01: తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మండల అధ్యక్షుడిగా జడ్పిహెచ్ఎస్ రఘు నాథపల్లిలో పని చేస్తున్న బాల్నే నాగభూషణం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం టీపీటీఎఫ్ మండల కార్యవర్గంను ఎన్నుకున్నారు. అధ్యకుడిగా బాల్నే నాగభూషణం, ఉపాధ్యక్షులుగా పి.సంపత్, బి.రేణుక, కె.సునంద, ప్రధాన కార్యదర్శిగా జి . ల చ్చి ం ా ం , కార్యదర్శులుగా కె.కళింగం, యం.రవిందర్, పి.సారయ్య, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికయిన నాగభూషణం మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అంకిత భావంతో కృషి చేస్తానని అన్నారు. ఎన్నికల నిర్వహణాధికారిగా సిహెచ్.సత్యనారయణ రెడ్డి, పరిశీలకుడిగా యన్.యన్. రాజు వ్యవహరించారు.



## జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో నూతన పత్తి కొనుగోళ్లు ప్రారంభం



కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 01/అక్షర న్యూస్:: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతన పత్తి కొనుగోళ్లను గురువారం మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న--సదానందం నూతన పత్తి కొనుగోలు ప్రక్రియను ప్రారంభించారు. రైతులు పండించిన పత్తికి మార్కెట్‌లో సరైన ధర లభించేలా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులు, వ్యాపారులను సూచించారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ.. రైతులు తమ పత్తిని మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరిగే కొనుగోలు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పత్తి నాణ్యతను బట్టి ధరలు నిర్ణయించే క్రమంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని మార్కెట్ సిబ్బందికి సూచించారు.కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శులు మల్లేశం, రాజా, మాజీ అడ్తిదారుల సంఘం అధ్యక్షులు ఎగిత అశోక్, అడ్తి దారుల సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, ఉపాధ్యక్షులు గుత్తి కుమార్, మార్కెట్ వ్యాపారస్తులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధు యాష్కీ గౌడ్ ను సన్మానించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

- **ఏఐపీసీ చైర్మన్‌గా నియామకంపై హర్షం వ్యక్తం.**

హైదరాబాద్/ అక్టోబర్ 1 / అక్షరం న్యూస్ -: ఆల్ ఇండియా కాంగ్రెస్ ప్రొఫెషనల్స్ కమిటీ (ఏఐపీసీ) చైర్మన్‌గా నియమితులైన మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్‌ను టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఆయన స్వగృహంలో మధు యాష్కీ గౌడ్‌ను శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు యాదవ్ మాట్లాడుతూ.. నిజామాబాద్ ఎంపీగా మధు యాష్కీ గౌడ్ అందించిన సేవలు, విదేశాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేసిన కృషి అభినందనీయమన్నారు. ప్రస్తుతం ఏఐపీసీ చైర్మన్‌గా ఆయనకు బాధ్యతలు అప్పగించడం తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులకు గర్వకారణమని పేర్కొన్నారు. మధు యాష్కీ గౌడ్ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ప్రొఫెషనల్స్, విద్యావంతులను కాంగ్రెస్ పార్టీతో అనుసంధానం చేసేందుకు మరింత కృషి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ అధిష్టానం ఆయనపై ఉంచిన నమ్మకానికి ఈ నియామకం నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా మధు యాష్కీ గౌడ్‌కు మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



## గాంధీ జయంతి సందర్భంగా జమ్మికుంటకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

- **కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం: యువ మోర్చా పట్టణ అధ్యక్షులు తుర్పాటి శంకర్**

కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 01/అక్షరం న్యూస్: శుక్రవారం రోజున గాంధీ జయంతి సందర్భంగా జమ్మికుంట పట్టణానికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విచ్చేయనున్న నేపథ్యంలో నిర్వహించనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భారతీయ జనతా యువ మోర్చా పట్టణ అధ్యక్షులు తుర్పాటి శంకర్ పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా జమ్మికుంట గాంధీ చౌరస్తాలో నిర్వహించనున్న కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. మహాత్మా గాంధీ ఆశయాలను స్మరించుకుంటూ నిర్వహించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ జమ్మికుంటకు రానున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుర్పాటి శంకర్ కోరారు. పట్టణంలోని యువత, యువ మోర్చా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## జిల్లా రేషన్ డీలర్లు ఉపాధ్యక్షుడిగా టి వెంకటేశ్వర్లు (బాబు )

- **జాయింట్ సెక్రటరీగా సరాబు మణికంఠ..**
- **రేషన్ డీలర్ల కమిటీ సమావేశం..**



ఖమ్మం/ తల్లాడ టౌన్ అక్టోబర్ 1 (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా రేషన్ డీలర్ల కమిటీ వారి ఆధ్వర్యంలో తల్లాడలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఖమ్మంజిల్లా రేషన్ డీలర్లు ఉపాధ్యక్షుడిగా టి వెంకటేశ్వర్లు (బాబు )ని ఉపాధ్యక్షులుగా మరియు సరాబు మణికంఠ ని జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగాఎన్ను కొన్నారు. నూతన కమిటీకి తల్లాడ మండల రేషన్ డీలర్ల తరఫున శుభాకాంక్షలు తెలియంజేసారం. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షులు మరియు కార్యవర్గం పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.



## రామిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన టీడీపీ నాయకులు

- **దశదిన కర్మకు హాజరై కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన టీడీపీ నాయకులు**



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 1 (అక్షరం న్యూస్)

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గువ్వల రామిరెడ్డి దశదిన కర్మ కార్యక్రమానికి టీడీపీ నాయకులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రామిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ గువ్వల రామిరెడ్డి సుదీర్ఘకాలం ప్రజా జీవితంలో ఉంటూ ప్రజలతో సన్నిహితంగా మెలిగారని, తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించారని గుర్తుచేశారు. ఆయన మృతి కుటుంబ సభ్యులతో పాటు సన్నిహితులు, అభిమానులకు తీరని లోటని అన్నారు. రామిరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకులు కేతినేని హరీష్, టీడీపీ మండల అధ్యక్షులు సరికొండ శ్రీనివాసరాజు, ధూపాటి భద్రరాజు, కూచుపూడి వెంకటేశ్వరరావు, అడ్వకేట్ బయ్యావరపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకోవాలి..

- **విద్యుత్ శాఖ డీఈ బండి శ్రీనివాసరావు**



ఖమ్మం/ మధిర అక్టోబర్ 1 (అక్షరం న్యూస్)

ప్రతి కుటుంబం సౌర విద్యుత్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకుని విద్యుత్ ఉత్పత్తి జరుగుట వలన విద్యుత్తును పొదుపు చేయడమే కాకుండా విద్యుత్ వినియోగ ఖర్చులను తగ్గించుకోవచ్చని విద్యుత్ శాఖ డివిజన్ డీఈ బండి శ్రీనివాసరావు సూచించారు. గురువారం స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ శాఖ, రెడ్కో సంస్థ సంయుక్త మరియు సంబంధిత జాతీయ బ్యాంకు అధికారులతో కలిసి స్థానిక విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయ ప్రాంగణంలో సౌర విద్యుత్ ప్యానళ్ల ఏర్పాటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ మఫ్త్ బిజిలి యోజన పథకం కింద సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకునే అర్హులైన వినియోగదారులకు రూ.78 వేల వరకు సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. సోలార్ ద్వారా ఉత్పత్తి చేసే విద్యుత్‌ను విద్యుత్ సంస్థలు కొనుగోలు చేసే అవకాశం ఉండటంతో వినియోగదారులకు అదనపు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. మధిర విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయంలో అక్టోబర్ 1 నుంచి 3వ తేదీ వరకు మూడు రోజులపాటు అవగాహన, నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న వినియోగదారులు ఆధార్ కార్డు, పాస్‌పోర్టు ఫొటో, విద్యుత్ బిల్లు, బ్యాంకు పాస్‌బుక్‌తో కార్యాలయానికి వచ్చి నమోదు చేసుకోవాలని సూచించారు. మధిర విద్యుత్ శాఖ డిఈ బండి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బందితోపాటు మధిర డివిజన్ స్థానిక ప్రజాప్రతినిధులు, రెడ్ కో సంస్థ మరియు బ్యాంకు అధికారులు విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ రక్షణ చట్టం తేవాలి



కరీంనగర్/హుజురాబాద్/అక్టోబర్ 01/అక్షరం న్యూస్: బీసీలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే బీసీ రక్షణ చట్టాన్ని తీసుకురావాలని హుజురాబాద్ నియోజకవర్గ బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షులు సందేల వెంకన్న డిమాండ్ చేశారు. బీసీ జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య పిలుపు మేరకు గురువారం హుజురాబాద్ స్థానిక హైస్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. బీసీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని, స్థానిక సంస్థలు, చట్టసభల్లో కనీసం 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. విద్య, ఉద్యోగ రంగాల్లోనూ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు మన వంతు కృషి చేయాలి..

- **చదివే విజయానికి నాంది కావాలి..**



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 1 (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం రామానుజవరం గ్రామంలో

యుపిఎస్ పాఠశాల నందు విద్యార్థులకు టై బెల్టలను రామానుజవరం మాజీ ఉపసర్పంచ్ యన్నం శ్రీనివాస్ రెడ్డి వారి తల్లిదండ్రులు యన్నం కృష్ణారెడ్డి రుక్మిణి దంపతులు ప్రాథమిక పాఠశాల వారి సౌకర్యార్థం విద్యార్థులకు బహుకరించారు..అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ దాతల సహాయ సహకారలతో పాఠశాలలో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడతామని వారు అన్నారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన ఊరుకు మన పాఠశాలకు తోచిన విధంగా సహాయం చేసి విద్యార్థుల భవిష్యత్తుకు మన వంతు కృషి చేయాలని, చదివే విజయానికి నాంది కావాలని .. వారు ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో దాతలు యన్నం కృష్ణారెడ్డి రుక్మిణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేళ్లూరి వెంకటప్పయ్య, శర్మ పంచాయతీ కార్యదర్శి టి. లావణ్య, అంగనవాడి టీచర్, వర్కర్లు విద్యార్థిని, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు

## మహిళా సంఘాల పెట్రోల్ బంకు ఏర్పాటు ప్రతిపాదనను రద్దు చేయాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )అక్టోబరు 01: మండల కేంద్రంలోని శిథిలమైన ప్రభుత్వ హాస్టల్ ఖాళీ స్థలంలో భవిష్యత్తు తరాలకు చరిత్ర .. ఉపయోగపడే విధంగా పక్కా భవనాల సముదాయం నిర్మించేటట్లు తగిన చర్యలు తీసుకోవాలని స్టేషన్ ఘనాపూర్ కడియం శ్రీహరికి మండల కాంగ్రెస్ నాయకులతో పాటు గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు హన్మకొండలోని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వగృహంలో కాంగ్రెస్ నాయకులతో పాటు గ్రామస్థులు గురువారం ఆయనను కలిసి గతంలో ప్రతిపాదిం చిన మహిళా సంఘాల పెట్రోల్ బంకు ఏర్పాటు ప్రతిపాదనను రద్దు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే ఎమ్మెల్యే ఫోన్లో కలెక్టర్ తో మాట్లాడి భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేటట్లు పక్కా భవననాల సముదాయాన్ని నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మరుజోడు రాంబాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె మహేందర్ రెడ్డి, కోళ్ల రవి, ఎండి. బాషుమియా, బొల్లం రాజీవ్, పేర్నె రవి, ద్యావర యాకయ్య, లోనే శ్రావణ్ కుమార్. జేరిపోతుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కాలనీకి దారేది..?

- **ఇళ్లకు వెళ్లేందుకు రహదారి లేక అవస్థలు.. చెట్లు, పొదలతో భయానక పరిస్థితి**
- **అధికారులు స్పందించి రహదారి సౌకర్యం కల్పించాలని కాలనీవాసుల విజ్ఞప్తి**



కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 01/అక్షరం న్యూస్: జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డులో ఉన్న బీసీ కాలనీ వాసులు కనీస రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలోని ఇళ్లకు వెళ్లేందుకు సరైన రహదారి లేకపోవడంతో కాలనీవాసులు ఇరుకైన మట్టి దారినే రాకపోకలకు ఉపయోగించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.ప్రస్తుతం ఈ దారి ఇరువైపులా చెట్లు, పొదలు, పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగిపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. వర్షాలు కురిసిన సమయంలో మట్టి దారి బురదమయంగా మారడంతో నడిచి వెళ్లడం కూడా కష్టంగా మారుతోందని చెబుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, మహిళలు ఈ దారిలో ప్రయాణించేటప్పుడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.కాలనీలో అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు వాహనాలు సైతం లోపలికి వెళ్లేందుకు ఇబ్బందికర పరిస్థితి ఉందని స్థానికులు పేర్కొంటు న్నారు. ఎన్నో ఏళ్లుగా సమస్య ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మున్సిపల్ అధికారులు స్పందించి కాలనీలోని చెట్లు, పొదలను తొలగించి, కనీసం నడిచేందుకు అనువైన రహదారిని ఏర్పాటు చేయడంతో పాటు శాశ్వతంగా రోడ్డు సౌకర్యం కల్పించాలని బీసీ కాలనీవాసులు కోరుతున్నారు.



# ప్రమోషన్ పొందిన పోలీస్ అధికారులకు ఘన సన్మానం..



ఖమ్మం/తల్లాడ టౌన్ అక్టోబర్ 1 (అక్షరం న్యూస్)

తల్లాడ పోలీస్ స్టేషన్ నుంచి హెడ్ కానిస్టేబుల్ స్థాయి నుంచి ఏఎస్ఐ గా ప్రమోషన్ పొంది బదిలీపై వెళ్తున్న కే. చెన్నారావు , బి.పిచ్చయ్య, హెడ్ కానిస్టేబుల్ గా బదిలీపై వెళ్తున్న టి. వెంకటేశ్వరావు ని వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాపా. సుధాకర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాపా. సుధాకర్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ అంకితభావంతో పనిచేసి ప్రమోషన్ పొందడం అభినందనీయమని అన్నారు. ప్రజలకు సేవ చేయడం పోలీసుల పాత్ర ఎంతో కీలకమని, కొత్త బాధ్యతలలో కూడా ఇదే నిబద్ధతతో విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ప్రమోషన్ తో పాటు బదిలీపై వెళ్తున్న వారికి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు, విజయాలు లభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఎన్. వెంకటకృష్ణ , వెంకటేష్ పోలీస్ సిబ్బంది, పాత్రికేయ మిత్రులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ భవన్‌ను సందర్శించిన..వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కుటుంబ సభ్యులు



ఖమ్మం/ వైరా టౌన్ అక్టోబర్ 1 (అక్షరం న్యూస్)

వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి న్యూఢిల్లీలోని పార్లమెంట్ భవన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు శ్రీమతి లలిత కుమార్తెలు గాయత్రి, చందన, కుమారుడు విఘ్నేష్ నాయక్ మరియు వ్యక్తిగత సహాయకుడు వినోద్ పాల్గొన్నారు. దేశ ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలిచిన పార్లమెంట్ భవన్‌ను సందర్శించడం కుటుంబ సభ్యులకు ప్రత్యేక అనుభూతిని కలిగించింది. దేశ పాలన, పార్లమెంటరీ వ్యవస్థకు సంబంధించిన చారిత్రక ప్రాధాన్యతను ఈ సందర్భంగా వారు ఆసక్తిగా పరిశీలించారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నీకి ఎంపికైన క్రీడాకారులకు జెర్సీలు అందజేత..

- మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ప్రదానం చేసిన తుంబూరు దయాకర్ రెడ్డి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 1 (అక్షరం న్యూస్)

ఖమ్మం: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ఈ నెల రెండో తేదీ నుంచి జరగనున్న జూనియర్ బాలుర, సబ్ జూనియర్ బాలికల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు.. ఆదివారం రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జెర్సీలు ప్రదానం చేశారు. పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి.. ఈ సందర్భంగా క్రీడా దుస్తులు అందజేశారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మంచి శిక్షణ అందుతోందని, ఈ పోటీల్లో ప్రతిభ చాటి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ క్రిస్టఫర్ బాబు, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# రూ. 200 కోట్లతో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 1 ( అక్షరం న్యూస్)

రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటిఏదులాపురం మున్సిపాలిటీలో టీజీఎన్ పీడీసీఎల్ డివిజన్ కార్యాలయం, విద్యుత్ రెవెన్యూ కార్యాలయ భవనం ప్రారంభోత్సవం గృహజ్యోతి లబ్ధిదారులకు రూ. 40.19 కోట్ల సబ్సిడీ వర్తించినట్లు వెల్లడి

ఏదులాపురం మున్సిపాలిటీ : పాలేరు నియోజకవర్గంలో, ప్రత్యేకంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారానికి రూ.205 కోట్లతో వివిధ రకాల అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. బుధవారం వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తరుణీ హట్ ప్రాంగణంలో టి జి ఎన్ పి డి సి ఎల్ డివిజన్ కార్యాలయం, విద్యుత్తు రెవెన్యూ కార్యాలయ భవనాన్ని కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు.

## గృహ జ్యోతి లబ్ధిదారులకు రూ. 40.19 కోట్ల సబ్సిడీ..

వినియోగదారులకు అంతరాయం లేని విద్యుత్ సరఫరా కొరకు 33కేవీ ఇంటర్ లింకింగ్ లైన్ ఫీడర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత రెండేళ్లలో 632 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయించామని, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల్లో నాలుగు సబ్ స్టేషన్లను ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు. పాలేరు నియోజకవర్గంలో గత రెండేళ్లలో గృహ జ్యోతి లబ్ధిదారులకు రూ. 40.19 కోట్ల సబ్సిడీ వర్తించినట్లు తెలిపారు. మోడల్ సోలార్ గ్రామం పథకం లో భాగంగా.. నేలకొండపల్లిలోని చెరువు మాదారంలో 1,350 మంది గృహ వినియోగదారులకు రూ. 15.66 కోట్ల వ్యయంతో 2,709 కే డబ్ల్యూ సామర్థ్యంతో సౌర విద్యుత్ పలకల పనులు పురోగతిలో ఉన్నాయని, అలాగే రైతుల కోసం రూ. 31.08 కోట్లతో సౌర విద్యుత్ సౌకర్య పనులు చేపట్టినట్లు తెలిపారు. అత్యవసర విద్యుత్ పునరుద్ధరణ కోసం విద్యుత్ అంబులెన్స్(ఈఆర్టీ వాహనం)ను అందుబాటులోకి తెచ్చామని వివరించారు. ఈ కార్యక్రమంలో. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, టీజీఎన్ పీడీసీఎల్ డైరెక్టర్ మధుసూదన్ రావు, ఏదులాపురం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ ఈ శ్రీనివాస చారి, డీఈ నాగేశ్వరరావు, కాంగ్రెస్ ఏదులాపురం మున్సిపాలిటీ అధ్యక్షులు బానోత్ కిషోర్ నాయక్, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు తోట వీరభద్రం, మాజీ మార్కెట్ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు మంత్రి పొంగులేటి పరామర్శ..





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 1 (అక్షరం న్యూస్)

తల్లాడ/ఖమ్మం రూరల్: జిల్లాలో పలు కుటుంబాలను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం పరామర్శించారు. తల్లాడ లో గువ్వల రామిరెడ్డి, గొల్లగూడెం గ్రామంలో గుండేటి కేశవరెడ్డి ఇటీవల మరణించగా.. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి తో కలిసి వారి నివాసాలకు వెళ్లి మృతుల చిత్రపటాల వద్ద మంత్రి నివాళులు అర్పించారు. అలాగే.. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం..ఖమ్మం రూరల్ మండలం కస్నాతండాలో.. అజ్మీర వెంకన్న తల్లి సుక్కమ్మ ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులు అజ్మీర భాస్కర్, అజ్మీర కృష్ణలను పరామర్శించారు. గోపిశెట్టికి పరామర్శ..: కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు అస్వస్థతకు గురవగా.. తల్లాడ లోని వారి నివాసానికి వెళ్లి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. ఆరోగ్య వివరాలు తెలుసుకుని.. త్వరగా కో లు కో వా ల ని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో..: టిపిసిసి ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మువ్వా విజయబాబు, కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడుగునూరి లక్ష్మారెడ్డి, ఫోట్రూ అర్జున్ రావు, తోట వీరభద్రం, జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు కాటేపల్లి కిరణ్, యాసా శ్రీకాంత్, పాపా నాయక్, పలువురు సర్పంచ్ లు, నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ లో భారీగా చేరికలు..

- ఖమ్మం రూరల్ మండలం ఎంవీ.పాలెం, తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు, కేశవాపురం గ్రామాల నుంచి 50కుటుంబాలు చేరిక
- బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం, ఎంఎల్ పార్టీల నుంచి వలస..
- కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 1 (అక్షరం న్యూస్)

ఖమ్మం:పాలేరు నియోజకవర్గంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరుతున్నారు. వివిధ పార్టీల నుంచి వలసలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో గురువారం ఖమ్మం రూరల్ మండలం ఎంవీ. పాలెంకు చెందిన సీపీఐ, సీపీఎం, ఎంఎల్ పార్టీలకు చెందిన 25 కుటుంబాల వారు, తిరుమలాయపాలెం మండలంలోని కేశ్వాపురం, పిండిప్రోలు గ్రామాల నుంచి బీఆర్ఎస్, సీపీఎం, ఎంఎల్ పార్టీలకు చెందిన 25 కుటుంబాలు.. మొత్తం 50 కుటుంబాల వారు ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ లో చేరారు. వీరికి మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పిండిప్రోలు గ్రామాన్ని గత పాలకులు నిర్లక్ష్యం చేశారని, మంత్రి పొంగులేటి అక్కడ మౌలిక సదుపాయాల కల్పన కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. పాలేరు నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, గ్రామాలను కలుపుతూ బీటీ రోడ్లు పూర్తిచేయిస్తున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ధి చేకూరుస్తున్నామని తెలిపారు.



పొంగులేటి నాయకత్వాన్ని నచ్చి, మెచ్చి, అభివృద్ధిని కాంక్షిస్తూ కాంగ్రెస్ గూటికి చేరడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, పార్టీలో చేరిన వారందరికీ నిరంతరం అండగా నిలుస్తామని అభయమిచ్చారు.

ఈ కార్యక్రమాల్లో.. పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు తోట వీరభద్రం, కొప్పుల అశోక్, మాజీ ఎంపీపీ మంగీలాల్, మందపల్లి నాగమణి, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు దూదిమెట్ల వెంకట్, నాయకులు దొడ్డా గురవయ్య, షేక్ సలీం, రాయండ్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి అధ్వర్యంలో జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం

- రోజున రక్తదాన శిబిరం ..
- ప్రజలందరూ రక్తదానం చేసి... ప్రజల ప్రాణాలను కాపాడాలి...
- రాజేష్ పాండే డి.ఐ.జి, ఓపిఎస్ సిఆర్పిఎఫ్ కుంట
- 59 మంది రక్తదానం..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం, అక్టోబర్ 1 (అక్షరం న్యూస్)

జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు.జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారు ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా, ఇంజిరామ్లో 219వ బెటాలియన్ సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ రక్తదాన శిబిరాన్ని ఆపరేషన్ కొంటా అధికారి రాజేష్ పాండే, డి.ఐ.జి, ఓపిఎస్ కుంట, వారు ప్రారంభించగా కమాండెంట్లు శ్రీ ప్రేమ్ జీత్ కుమార్, విజయ భాస్కర్, పార్థసారథి ఘోష్, విశ్వదీప్, సుధీర్ కుమార్ చౌహాన్, మరియు మెడికల్ ఆఫీసర్ డా"సుప్రియ మరియు జవాన్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజేష్ పాండే, డిఐజి గారు మాట్లాడుతూ రక్తదానం ఒక గొప్ప మానవతా సేవ అని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రమాద బాధితులు, తలసేమియా, సికిల్ సెల్ అనీమియా, కేన్సర్ వ్యాధి వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి రక్తం ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చైర్మన్ డా. ఎస్.ఎల్. కాంతారావు, వైస్ చైర్మన్ చల్లగుళ్ల నాగేశ్వరరావు హాజరై రక్తదాతలను అభినందించారు. ఈ రక్తదాన శిబిరంలో 59 మంది రక్తదానం చేసినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాచలంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ రాష్ట్రంలోని ప్రధాన రక్త బ్యాంకుల్లో ఒకటిగా సేవలందిస్తోందని, అత్యంత ఆధునికమైన పరికరాలు ఈ బ్లడ్ బ్యాంక్లో సమకూర్చబడినవని, సురక్షితమైన రక్తాన్ని అవసరమైన వారికి సరఫరా చేస్తున్నామని ఈ సౌకర్యాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపినారు. తదుపరి వారు సిఆర్పిఎఫ్ అధికారులకు ధన్యవాదాలు తెలుపుతూ, వారిని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో

డా" ఎ.ఎస్.ఆర్.చంద్ర ప్రసాద్, జిల్లా కోశాధికారి టి.వి. బాలయోగి, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.బి.జి. తిలక్, యంబి నర్సారెడ్డి, పల్లంటి దేశప్ప, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సేవా స్ఫూర్తితో అర్జున్ దేవ్ ప్రథమ పుట్టినరోజు వేడుకలు..



ఖమ్మం/వైరా టౌన్ అక్టోబర్ 1 (అక్షరం న్యూస్)

వైరా: మిట్టపల్లి అర్జున్ దేవ్ ప్రథమ పుట్టినరోజు వేడుకలను కుటుంబ సభ్యులు సేవా స్ఫూర్తితో ఘనంగా నిర్వహించారు. మిట్టపల్లి నాగేశ్వరరావు--అరుణ దంపతుల మనవడు, మిట్టపల్లి మణికంఠ--మీనాక్షి దంపతుల కుమారుడైన అర్జున్ దేవ్ పుట్టినరోజు సందర్భంగా గుట్టబడి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, డ్రాయింగ్ సామగ్రి, పెన్సిళ్లను పంపిణీ చేశారు.అదేవిధంగా పాఠశాలలో పనిచేస్తున్న ఆయమ్మలకు చీరలను అందజేశారు. చిన్నారి పుట్టినరోజు వేడుకలను కేవలం కుటుంబ సభ్యుల మధ్య కాకుండా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమంగా నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వాసవి డైమండ్ క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య మహాసభ పెద్దలు, పాఠశాల సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.







# రాంగ్ రూట్‌లో డ్రైవింగ్.. ప్రాణాలకు రిస్క్..

- దూరం కొంచెం ఎక్కువైనా సరే.. సరైన మార్గంలోనే ప్రయాణించండి..
- రోడ్డు భద్రతపై వాహనదారులకు
- వైరా ఏసీపీ సారంగపాణి సూచనలు..

ఖమ్మం/ వైరా టౌన్ అక్టోబర్ 1 (అక్షరం న్యూస్)

వైరా: రాంగ్ రూట్‌లో వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని, కొంత దూరం లేదా కొన్ని నిమిషాలు ఆదా చేసుకోవాలనే ఉద్దేశంతో వాహనదారులు తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవద్దని వైరా ఏసీపీ సారంగపాణి సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ, సక్రమమైన మార్గంలోనే ప్రయాణించాలని ఆయన కోరారు.

ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. రోడ్డు మీద ప్రయాణించే ప్రతి ఒక్కరి భద్రత కూడా తన బాధ్యతేననే భావన వాహనదారుల్లో ఉండాలని అన్నారు. "దూరం కొంచెం ఎక్కువైనా ఫర్వాలేదు.. రాంగ్ రూట్ మాత్రం వద్దు" అనే నియమాన్ని ప్రతి వాహనదారుడు పాటించాలని సూచించారు.రాంగ్ రూట్‌లో ప్రయాణించడం వల్ల ఎదురుగా వచ్చే వాహనదారులకు వాహనం ఊహించని దిశలో కనిపిస్తుందని, దీంతో బ్రేక్ వేసే అవకాశం లేదా తప్పించుకునే సమయం చాలా తక్కువగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా రద్దీగా ఉండే రహదారులు, జంక్షన్లు, మలుపులు, బ్రిడ్జిలు, హైవేలు, సర్వీస్ రోడ్ల వద్ద రాంగ్ రూట్ ప్రయాణం మరింత ప్రమాదకరమని హెచ్చరించారు.కొన్ని నిమిషాల ఆదా.. జీవితాంతం నష్టం కావొద్దుగమ్యస్థానానికి త్వరగా చేరుకోవాలనే ఆలోచనతో వాహనదారులు రాంగ్ రూట్‌లో వెళ్లడం, డివైడర్లను దాటడం, నో-ఎంట్రీ మార్గాల్లో ప్రవేశించడం వంటి చర్యలకు పాల్పడవద్దని ఏసీపీ సూచించారు."కొన్ని నిమిషాలు ఆదా చేసుకోవాలనే ప్రయత్నం.. జీవితాంతం కుటుంబానికి దూరం చేసే ప్రమాదంగా మారవచ్చు. ప్రయాణంలో వేగం కంటే ప్రాణ భద్రతే ముఖ్యం." అని ఆయన పేర్కొన్నారు.ఎదురుగా వచ్చే వాహనాలపై ప్రత్యేక జాగ్రత్తరాంగ్ రూట్‌లో వాహనం నడిపేటప్పుడు ఎదురుగా వచ్చే వాహనాలను ఢీకొనే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, భారీ వాహనాలు ఎదురెదురుగా ఢీకొంటే తీవ్ర గాయాలు లేదా ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందన్నారు.రోడ్డుపై ఇతర వాహనదారులు కూడా తప్పులు చేయవచ్చునే విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, "నేను జాగ్రత్తగా ఉన్నాను కాబట్టి ప్రమాదం జరగదు" అనే నిర్లక్ష్య భావనకు తావివ్వకూడదని సూచించారు.ప్రయాణికులూ బాధ్యత వహించాలికారు, ఆటో, క్యాబ్ లేదా ఇతర వాహనాల్లో ప్రయాణించే సమయంలో డ్రైవర్ రాంగ్ రూట్‌లో వెళ్లేందుకు ప్రయత్నిస్తే ప్రయాణికులు కూడా దా ని ని



అడ్డుకోవాలని ఏసీపీ కోరారు."డ్రైవర్ తప్పు చేస్తున్నప్పుడు మౌనంగా ఉండటం కూడా ప్రమాదాన్ని పెంచుతుంది. రాంగ్ రూట్‌లో వెళ్లవద్దని డ్రైవర్‌కు స్పష్టంగా చెప్పండి." అని సూచించారు. అదేవిధంగా, డ్రైవర్ అతివేగంగా నడిపినా, ప్రమాదకరంగా ఓవర్‌టేక్ చేసినా, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేసినా ప్రయాణికులు హెచ్చరించాలని కోరారు.ద్విచక్ర వాహనదారులు మరింత అప్రమత్తంగా ఉండాలిద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్‌ను సరిగ్గా బిగించుకోవాలని సూచించారు. ఒక చిన్న తప్పిదం కూడా ద్విచక్ర వాహనదారుల విషయంలో తీవ్ర పరిణామాలకు దారితీసే అవకాశం ఉందన్నారు.వాహనం నడుపుతున్నప్పుడు సెల్‌ఫోన్ మాట్లాడటం, మెసేజ్‌లు చూడటం, హెడ్‌ఫోన్లు ఉపయోగించడం, వెనుక కూర్చున్న వ్యక్తితో మాట్లాడుతూ రహదారిపై ఏకాగ్రత కోల్పోవడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.

### కారు ప్రయాణంలో సీట్‌బెల్ట్ తప్పనిసరి

కారు, జీప్, క్యాబ్ తదితర నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్‌బెల్ట్ వినియోగించాలని ఏసీపీ సూచించారు. ముఖ్యంగా ముందు సీటులో కూర్చున్నవారు మాత్రమే కాకుండా, సాధ్యమైనంత వరకు వెనుక సీటులో ప్రయాణించే వారు కూడా సీట్‌బెల్ట్ ధరించడం అలవాటుగా చేసుకోవాలని కోరారు.

### ఓవర్‌టేకింగ్‌లో తొందర వద్దు

ముందున్న వాహనాన్ని ఎలాగైనా దాటాలనే ఉద్దేశంతో ప్రమాదకరంగా ఓవర్‌టేక్ చేయవద్దని సూచించారు. మలుపులు, బ్రిడ్జిలు, జంక్షన్లు, ఎదురుగా వాహనాలు వస్తున్న ప్రాంతాలు, పరిమిత దృశ్యమానత ఉన్న ప్రదేశాల్లో ఓవర్‌టేకింగ్ చేయడం ప్రమాదకరమన్నారు.

వాహనదారులు రహదారి పరిస్థితులకు అనుగుణంగా వేగాన్ని నియంత్రించుకోవాలని, ముందున్న వాహనంతో తగినంత సురక్షిత దూరం పాటించాలని సూచించారు.

### రాత్రి ప్రయాణంలో ప్రత్యేక జాగ్రత్తలు

రాత్రి సమయంలో రహదారిపై దృశ్యమానత తగ్గే అవకాశం ఉన్నందున వాహనదారులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ తెలిపారు. ఎదురుగా వచ్చే వాహనాల హెడ్‌లైట్ల వల్ల చూపు దెబ్బతినే పరిస్థితుల్లో వేగాన్ని తగ్గించి, నియంత్రణతో ప్రయాణించాలని సూచించారు.నిద్ర మత్తులో లేదా తీవ్ర అలసటతో వాహనం నడపకూడదని, అవసరమైతే వాహనాన్ని సురక్షిత ప్రదేశంలో నిలిపి విశ్రాంతి తీసుకున్న తర్వాత ప్రయాణాన్ని కొనసాగించాలని తెలిపారు.

### రోడ్డు మీద ప్రతి ఒక్కరి బాధ్యత

రోడ్డు భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, వాహనదారులు, ప్రయాణికులు, పాదచారులు, వాహన యజమానులు---ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను తగ్గించగలమని ఏసీపీ పేర్కొన్నారు.ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం, నో-ఎంట్రీ మార్గాల్లో ప్రవేశించకపోవడం, వన్‌వే నిబంధనలను పాటించడం, వేగ పరిమితులను గౌరవించడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకపోవడం వంటి ప్రాథమిక భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు."రోడ్డుపై మనం చేసే ప్రతి నిర్ణయం మన జీవితాన్నే కాకుండా, ఎదురుగా వచ్చే వ్యక్తి జీవితాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. ఇంటి నుంచి బయలుదేరిన ప్రతి వ్యక్తి సురక్షితంగా తిరిగి ఇంటికి చేరుకోవడమే అసలైన విజయము." అని ఏసీపీ సారంగపాణి పేర్కొన్నారు.అందువల్ల దూరం తగ్గించుకోవడానికి రాంగ్ రూట్ ఎంచుకోవద్దని, వేగం కోసం ప్రాణాలను పణంగా పెట్టవద్దని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించవద్దని ఆయన వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.

### సురక్షిత ప్రయాణం.. మనందరి బాధ్యత"

"రాంగ్ రూట్ వద్దు -- రిస్క్ వద్దు -- ప్రాణాలతో ఆట వద్దు"

# విశ్రాంత పోలీసు అధికారుల సంక్షేమానికి సంఘం కట్టుబడి ఉంది..





- సూపర్ సీనియర్ పోలీసు అధికారులు- దంపతులకు ఘన సన్మానం.

ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్ అక్టోబర్ 1 (అక్షరం న్యూస్)

విశ్రాంత పోలీసు అధికారుల ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, ఆత్మీయతకు ప్రాధాన్యతనిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని విశ్రాంత పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులు తెలిపారు.సంఘం ఖమ్మం జిల్లా సర్వసభ్య సమావేశం గురువారం ఖమ్మం నగరంలోని ఈఆర్ఆర్ రిసార్ట్స్‌లో అధ్యక్షుడు ఆర్. రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి రుద్ర వెంకటనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని 75 నుంచి 80 ఏళ్ల వయస్సు కలిగిన సూపర్ సీనియర్ విశ్రాంత పోలీసు అధికారులు, వారి సతీమణులను ఘనంగా సన్మానించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ ఆల్ పెన్షనర్స్ సంఘాల గౌరవాధ్యక్షుడు ఏర్నేని రామారావు మాట్లాడుతూ, వృద్ధాప్యంలో ఉన్న విశ్రాంత పోలీసు అధికారులను వారి జీవిత భాగస్వాములతో కలిపి సన్మానించడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సూపర్ సీనియర్లలో ఆనందం, ఆత్మీయతను పెంపొందిస్తాయని, భవిష్యత్తులోనూ కొనసాగించి ఇతర సంఘాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు.

### ఆరోగ్యానికి ప్రాధాన్యత..

సంఘం నిర్వహిస్తున్న ఉచిత ఆరోగ్య శిబిరాలు సభ్యులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయని వక్తలు తెలిపారు. వయస్సు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి సభ్యుడు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.సంఘ సభ్యుడు మరణించినప్పుడు వారి కుటుంబానికి రూ.25,000 నగదు సహాయం అందిస్తూ, కష్టకాలంలో అండగా నిలుస్తున్నామని తెలిపారు. సభ్యుల సంక్షేమంతో పాటు వారి కుటుంబాలకు భరోసా కల్పించడం సంఘం ప్రధాన లక్ష్యాల్లో ఒకటని పేర్కొన్నారు.సంఘం గౌరవాధ్యక్షులు ఎస్.వి. ప్రతాపరెడ్డి, విశ్రాంత అదనపు ఎస్పీ; ముఖ్య సలహాదారు బిల్లా అశోక్ కుమార్, విశ్రాంత అదనపు ఎస్పీ; ఆర్. సాయి బాబా, విశ్రాంత అదనపు ఎస్పీ; వ్యవస్థాపక అధ్యక్షుడు హకీమ్; విశ్రాంత డీఎస్పీలు టి. ఈశ్వరయ్య, టి. సదానంద్ సింగ్, కె. నర్సయ్య, ఆకుల వెంకయ్య; విశ్రాంత ఇన్‌స్పెక్టర్ నాగయ్య; సంఘం ఉపాధ్యక్షులు ఎస్. సంజీవరావు, బి. నాగేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.

### సూపర్ సీనియర్ దంపతులకు సన్మానం..

పోలీస్ శాఖలో విశిష్ట సేవలందించిన సూపర్ సీనియర్ విశ్రాంత పోలీసు అధికారులు డాక్టర్ హలవత్ శీతల నాయక్, డాక్టర్ జె.ఎస్.కె. తులసీదాస్, సిహెచ్. రంగారావు, గులాం దస్తగిరి, సయ్యద్ ముస్తఫా, గడ్డం బాబురావు, బి. మోజస్, ఎం. బాబురావు, పి.ఎం. ముకుందరావు, మేకల ఇజ్రాయిల్ దంపతులను సన్మానించారు.సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ, తమ సేవలను గుర్తించి దంపతులను కలిపి సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. వయోభారంతో ఒంటరితనానికి గురవుతున్న వృద్ధులకు ఇలాంటి కార్యక్రమాలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, భవిష్యత్తులోనూ మరిన్ని ఆత్మీయ, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.కార్యక్రమంలో సంఘం కార్యనిర్వాహక సభ్యులు ఎస్.కె. సిద్ధయ్య, పల్లిపాడు సత్యనారాయణ, కోశాధికారి కె. సోమయ్య తదితరులతో పాటు సుమారు 300 మంది విశ్రాంత పోలీసు అధికారులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.దివంగత ఐజీపీ బొమ్మకంటి శంకర్రావు ఐపీఎస్ స్మారకార్థం సంఘం కార్యాలయ నిర్మాణానికి ఆయన కుటుంబ సభ్యులు రూ.30 లక్షల వరకు ఆర్థిక సహాయం ప్రకటించినందుకు, వారి కుటుంబానికి సంఘం ఏకగ్రీవంగా అభినందనలు తెలియజేశారు.

## ఉచిత కంటి వైద్య పరీక్షలు.. మొఘ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



మద్నూర్ / అక్టోబర్ 01 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ హెచ్. బస్వంత్ పటేల్ తెలిపారు. మొఘ గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం రోజున ఉదయం 8:00 గంటల నుండి 11: గంటల వరకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరానికి ముందస్తుగా చేర్కొని చికిత్సలు నిర్వహించుకోవాలని సర్పంచ్ కోరారు .బిచ్కుంద కేంద్రంలో ఉన్నటువంటి మోక్ష కంటి వైద్య నిపులు శిబిరంలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. గ్రామ ప్రజలకు కంటి చూపులో ఇబ్బందులు ఉన్నవారు, తరచూ తలనొప్పి, మెడ నొప్పితో బాధపడుతున్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అలాగే కళ్లు ఎర్రబడటం, కళ్ల వెంట నీళ్లు కారడం, చూపు మందగించడం, మోతిబిందు (శుక్లాలు/క్యాటారక్ట్ ) వంటి సమస్యలు ఉన్నవారు తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.కంటి చూపు లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్యం తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో తీవ్రమైన కంటి సమస్యలను నివారించవచ్చని తెలిపారు. గ్రామ ప్రజలందరూ వైద్య సిబ్బంది సూచించిన ఆరోగ్య నిబంధనలు పాటిస్తూ ఉదయాన్నే హాజరై ఉచిత కంటి పరీక్షలు చేయించుకోవాలని నిర్వాహకులు కోరారు.కంటి ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా.. ప్రారంభ దశలోనే పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరం అని తెలిపారు.

## వీధి కుక్కల బెడద నివారణకు ప్రత్యేక చర్యలు

**•నాలుగు రోజుల పాటు కుక్కలను పట్టే కార్యక్రమం**



మద్నూర్ / అక్టోబర్ 01 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

మద్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో వీధి కుక్కల బెడదను నివారించేందుకు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉష సంతోష్ మేస్త్రి పాలకవర్గం ప్రత్యేక చర్యలు చేపట్టింది. గ్రామ ప్రజలు, చిన్నారులు, వృద్ధుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సర్పంచ్ ఉష సంతోష్ మేస్త్రి ప్రత్యేక చొరవతో వీధి కుక్కలను పట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో భాగంగా మొదటి రోజే మద్నూర్ గ్రామంలోని వివిధ వీధులు, కాలనీల్లో సంచరిస్తున్న వీధి కుక్కలను నిపుణులైన సిబ్బంది సురక్షితంగా పట్టుకున్నారు. గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో కుక్కల బెడదను తగ్గించేలా చర్యలు కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఉష సంతోష్ మేస్త్రి మాట్లాడుతూ.. ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ వీధి కుక్కల సమస్యకు పరిష్కారం చూపేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. రాబోయే నాలుగు రోజుల పాటు నిరంతరాయంగా గ్రామంలోని వివిధ వీధులు, కాలనీల్లో కుక్కలను పట్టే ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు.మద్నూర్ గ్రామాన్ని ప్రజలకు ప్రశాంతమైన, సురక్షితమైన వాతావరణంగా తీర్చిదిద్దడమే గ్రామ పంచాయతీ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమానికి గ్రామ ప్రజలు సహకరించాలని సర్పంచ్ ఉష సంతోష్ మేస్త్రి కోరారు.

## మద్నూర్ ఎంపీఓ సత్యనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు



మద్నూర్ / అక్టోబర్ 01 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (యం. పి. ఓ) ఆర్.వి. సత్యనారాయణ గురువారం తమ పుట్టినరోజును జరుపుకున్నారు. ఈ సందర్భంగా డోంగ్లీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బాచవార్ లక్ష్మణ్ పటేల్, మొఘ గ్రామ సర్పంచ్ హెచ్ . బస్వంత్ పటేల్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.?మండలంలో గ్రామ పంచాయతీల అభివృద్ధికి, పాలనా నిర్వహణకు ఎంపీఓ సత్యనారాయణ అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. అభిమానంతో శుభాకాంక్షలు తెలియజేసిన ప్రజాప్రతినిధులకు, నాయకులకు ఎంపీఓ సత్యనారాయణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రనగర్‌లో బాధిత కుటుంబానికి టాటా ఏ.ఐ.ఏ. క్లెయిమ్ చెక్కు అందజేత




మద్నూర్ / అక్టోబర్ 01 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

నిజామాబాదు జిల్లా నందిపేట్ మండలం ఆంధ్రనగర్‌కు చెందిన ఓ బాధిత కుటుంబానికి టాటా ఏ.ఐ.ఏ.లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ నుంచి రూ.6,25,000 క్లెయిమ్ చెక్కును ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, టాటా ఏ.ఐ.ఏ ఇన్సూరెన్స్ మేనేజర్ సాయిరాం చేతుల మీదుగా అందజేశారు.కుటుంబ యజమాని టాటా ఏ.ఐ.ఏ సంస్థకు చెందిన ఫార్చ్యూన్ గ్యారంటీ ప్లస్ పాలసీని తీసుకుని ఏడాదికి రూ.50,000 ప్రీమియం చెల్లిస్తున్నట్లు తెలిపారు. అయితే పాలసీ తీసుకున్న మరుసటి ఏడాదే ఆయన బ్రెయిన్ ట్యూమర్ కారణంగా అకాల మరణం చెందడంతో, బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఇన్సూరెన్స్ క్లెయిమ్ మొత్తాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. ఆపద సమయంలో ఇన్సూరెన్స్ క్లెయిమ్ మొత్తం బాధిత కుటుంబానికి ఎంతో ఊరట కలిగిస్తుందని అన్నారు. భవిష్యత్తులో కుటుంబ ఆర్థిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ తగిన ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవాలని సూచించారు. క్లెయిమ్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసి బాధిత కుటుంబానికి సహకరించిన టాటా ఏ.ఐ.ఏ సంస్థ ప్రతినిధులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో టాటా ఏ.ఐ.ఏ ఇన్సూరెన్స్ మేనేజర్ సాయిరాం, కంపెనీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో మెరిసిన అక్షర కుసుమాలకు ఘనంగా సన్మానం




మంచిర్యాల జిల్లా/మందమర్రి, అక్టోబర్ 1/ అక్షరం న్యూస్ –:

వంద రోజుల్లో 100 శాతం అక్షరాస్యత కార్యక్రమానికి జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది ఢిల్లీలో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన కాసిపేట మండల ప్రతినిధి బృందాన్ని బుధవారం హైదరాబాద్ లో డైరెక్టరేట్ ఆఫ్ స్టేట్ ఎడ్యుకేషన్ (డీఎస్ఈ)లో రాష్ట్ర వయోజన విద్యాశాఖ సంచాలకులు శ్రీనివాసరెడ్డి ఘనంగా సన్మానించారు. ఢిల్లీలో తెలంగాణ ప్రతినిధులుగా పాల్గొని తమ ప్రతిభను చాటడంతో పాటు రాష్ట్రానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చినందుకు బృంద సభ్యులను శ్రీనివాసరెడ్డి అభినందించారు. కాసిపేట మండలంలో వంద రోజుల్లో 100 శాతం అక్షరాస్యత సాధించి సంపూర్ణ అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పురుషోత్తం, జిల్లా అధికార యంత్రాంగం, వాలంటీర్లు, అభ్యాసకులను ఆయన అభినందించారు. అలాగే 'అమ్మకు అక్షరమాల', 'ఉల్లాస్' కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్న తీరును ప్రశంసించారు. ఢిల్లీలో జాతీయ వేదికపై మాట్లాడిన వాలంటీర్ రాజేశ్వరి, లర్నర్ జ్యోతి, సాంస్కృతిక కార్యక్రమాల ఇన్‌చార్జిగా వ్యవహరించిన డీఆర్‌పీ బండ శాంకరి, పురుషోత్తం నాయక్‌లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ డీడీ పురుషోత్తం, స్టేట్ అడల్ట్ డెడికేషన్ డిప్యూటీ డైరెక్టర్ మహమ్మద్ నుమాన్, రంగారెడ్డి డిస్ట్రిక్ట్ డైరెక్టర్ అనిత, స్టేట్ కోఆర్డినేటర్ శైలజ, కాసిపేట మండల డీఆర్‌పీ బండ శాంకరి, వాలంటీర్లు రాజేశ్వరి, రజిత, కవిత, బండ సింధూర, లర్నర్లు జ్యోతి, భూమమ్మలను సన్మానించారు. ఈకార్యక్రమంలో అన్ని జిల్లాల వయోజన విద్యాశాఖ డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన సర్పంచ్



మద్నూర్ / అక్టోబర్ 1 (అక్షరం న్యూస్):

మొఘ గ్రామంలోని యూపీఎస్ పాఠశాలను గ్రామ సర్పంచ్ బస్వంత్ పటేల్ సందర్శించారు. మధ్యాహ్న భోజన సమయంలో పాఠశాలకు చేరుకున్న సర్పంచ్ విద్యార్థులతో కలిసి పంక్తిలో కూర్చొని భోజనం చేశారు.విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించిన ఆయన, భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందేలా చూడాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. పాఠశాలలో విద్యార్థుల విద్యాభ్యాసం, మౌలిక వసతులపై కూడా ఆరా తీశారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దమనిషి నాగ్‌నాథ్, డోంగ్లీ మండల పి. ఆర్. టి. యు. లు ప్రధాన కార్యదర్శి యాదవ్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీపై గ్రామ సభ నూతన అంగన్వాడీ భవనానికి తీర్మానం




మద్నూర్ / అక్టోబర్ 1 (అక్షరం న్యూస్- కామారెడ్డి )

డోంగ్లీ మండలం మాధన్ హిప్పరగా గ్రామంలో ఉపాధి హామీ పథకంపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కల్పిస్తున్న ఉపాధి అవకాశాలు, పనుల వివరాలు, పథకం ద్వారా గ్రామానికి కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.గ్రామ సభలో గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. గ్రామంలో నూతన అంగన్వాడీ భవనం నిర్మాణం కోసం పాలకవర్గం తీర్మానం చేసింది. అంగన్వాడీ కేంద్రం ద్వారా చిన్నారులకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన వసతులు కల్పించాల్సిన అవసరంపై చర్చించారు.

అలాగే గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధి అవకాశాల కల్పన తదితర అంశాలపై గ్రామస్తులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.గ్రామ సభ కార్యక్రమం లో సర్పంచ్ బాచవార్ లక్ష్మణ్ పటేల్, ఉప సర్పంచ్ సరూ బాయి, పంచాయతీ సెక్రెటరీ పవన్, మహిళ మండల అధ్యక్ష్యురాలు, మహిళ సంఘం సభ్యులు, అంగన్వాడీ టీచర్, ఆశ వర్కర్, గోపాల మిత్ర సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో పేదోళ్ళ సొంతింటి కల సాకారం

**•మున్సిపల్ చైర్మెన్: పద్మ శ్రీకాంత్.**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ అక్టోబర్ 1/అక్షరంన్యూస్:

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో, పేదోళ్ళ సొంతింటి కల సాకార మౌ తుందని మునిసిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ అన్నారు. గు రువారం మునిసిపల్ కేంద్రంలోని ఒకటవ వార్డులో రెం డు నూతన ఇందిరమ్మఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ హన్ రావు తీ వ్ర కృషితో రెండవ విడతలో ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రా నికి 98 నూతన ఇండ్లు మంజూరు అయ్యాయని తెలి పారు.ఇందిరమ్మ ఇండ్లను మంచి నాణ్యతతో కట్టుకోవా లని లబ్ధిదారులను కోరారు.ఈ సందర్భంగానూతన ఇం దిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఎమ్మెల్యే మద న్ మోహన్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె జగ్జీవన్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, మునిసిపల్ కౌన్సిలర్లు గాయిత్రి శ్యాం, స య్యద్ గఫార్,దశరథ్, లక్ష్మి శంకర్ కోఆప్షన్ సభ్యుడు పప్పు వెంకటేశం, కాంగ్రెస్ నాయకులు ప్యాలాల రాము లు, శ్యామ్ సుందర్, లబ్ధిదారులు తదితరులు పాల్గొ న్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం




కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ అక్టోబర్1/ అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి సొసైటీ పరిధిలోని ఆయా గ్రామాలైన గండి మాసానిపేట, ఎల్లారెడ్డి,మీసాన్ పల్లి, భిక్కనూర్, అడివి లింగాల, లక్ష్మాపూర్, హాజీపూర్, శివనగర్ లలో వరి కొ నుగోలు కేంద్రాలను సొసైటీ అధ్యక్షుడు ఏగుల నర్సింలు సొసైటీ ఉపాధ్యక్షుడు ప్రశాంత్ గౌడ్ తో కలిసి గురువా రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రై తులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏ ర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్ర యించి, మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు బోనస్ ను పొందాలని కోరారు. రైతులు ధాన్యాన్ని కేంద్రానికి తీసు కువచ్చే ముందు నాణ్యత ప్రమాణాలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రయ్య, సీఈఓ విశ్వనాథం, క్లస్టర్ ఆఫీసర్ లక్ష్మణ్, ఏఈఓ రవీందర్, కో ఆప్షన్ మెంబర్ ఎంఏ వహీద్, డైరెక్టర్లు దేవదాస్, లక్ష్మణ్, బాల్ రాజ్, పోచయ్య, సుఖేందర్ రెడ్డి, నారాయణ, ప్ర భాకర్ దాస్,జక్కులకృష్ణ, మాజీ సొసైటీ అధ్యక్షుడు, కాం గ్రెస్ పార్టీ నాయకుడు ఎంఏ ముఖిద్,వెంకటేశం,వహాబ్, శ్రవణ్ కుమార్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# షీ టీం పై అవగాహన





కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 1/అక్షరం న్యూస్:
ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశా లలో విద్యార్థులకు గురువారం షీ టీం సిబ్బంది అవగా హన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలు, మహిళల భద్రత కో సం షీ టీంలను ఏర్పాటు చేశారని, ఎవరైనా ఆకతాయి లు విద్యార్థినిలను వేధిస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు. లోన్ యాప్, మొబైల్ ఫోన్లో వ చ్చే ఫేక్ కాల్స్ ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎవరైనా సైబర్ నేరానికి మోసపోతే వెంటనే 1 930 నంబర్ కుసమాచారం ఇవ్వాలని అన్నారు. విద్యా ర్థులకు ఫోక్సో చట్టంపై వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, షీ టీం సభ్యులు శ్రీశైలం, సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

## సన్మానం



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి /అక్టోబర్ 1 /అక్షరంన్యూస్:
దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవ సంకల్ప్ అభియాన్ కా ర్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డి పట్టణ బిజెపి అధ్యక్షుడు అగల్ దివిటి రాజేష్ అధ్యక్షతన గురువారం అంగన్వాడీ టీచర్లకు, ఆశ వర్కర్లకు ఘనంగా సన్మానించారు. అం గన్వాడి కేంద్రాల ద్వారా 3--6 సంవత్సరాల చిన్నారుల కు విద్యాబోధన,వారి ఎదుగుదలతో పాటు వారి ఆరో గ్యాన్ని పర్యవే క్షించడం,పౌష్టికాహారం అందించడంతో పాటు గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అవసరమైన సలహా లు, సూచనలు అందిస్తూ అంగన్వాడీ టీచర్లు, ఆశా వ ర్కర్లు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఎల్లారెడ్డి మున్సిప ల్ కేంద్రంలోని1, 6,9,10,12 వ వార్డులలో అంగన్వాడి టీచర్లను, ఆశ వర్కర్ లను శాలువాలతో ఘనంగా స న్మానించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయ కుడు మర్రి బాలకిషన్ మాట్లాడుతూ, అంగన్వాడీ టీచ ర్లు చిన్నారుల విద్య,ఆరోగ్యం పౌష్టికాహారం విషయంలో ఎంతో కీలకమైన బాధ్యతను నిర్వర్తిస్తున్నారని, సమా జంలో అంగన్వాడీ టీచర్ల సేవలు ఎంతో విలువైనవని అన్నారు. వారి సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి ఒ క్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి శ్రీను,ఉపాధ్యక్షుడు కాశినాథ్,యువ నాయకులు రవి, రమేష్ తదితరులు,కార్యకర్తలు పాల్గొ న్నారు.

## క్లినికల్ శిక్షణ కొరకు అక్టోబర్ 15లోగా దరఖాస్తు చేసుకోవాలి

- **జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 1 (అక్షరం న్యూస్)
ఇంటర్మీడియట్ ఎం.ఎల్.టి. ఒకేషనల్ కోర్సులో మార్చి 2024 సంవత్సరం నుండి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు క్లినికల్ శిక్షణ ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకోని, ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. రవి బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థినీ, విద్యార్థులు తమ బయోడేటా ఫారంతో పాటు పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి సమీకృత జిల్లా కలెక్టర్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో అక్టోబర్ 15లోగా అందజేయాలని రవిబాబు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

గురుకుల పాఠశాల నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్..
ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 1 (అక్షరం న్యూస్)
రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం సహించబోమని, విద్య, వసతి, భోజనం, ఇతర మౌళిక వసతుల విషయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జిల్లా కలెక్టర్ గురువారం కలెక్టరేట్ లో సంబంధిత శాఖల అధికారులు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల అధికారులతో విద్యాసంస్థల నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, భోజనం, పారిశుధ్యం, భద్రత తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం అత్యంత సున్నితంగా వ్యవహరిస్తోందని కలెక్టర్ తెలిపారు. చిన్న పాటి ఘటనలను సైతం ఉన్నత స్థాయిలో పరిశీలిస్తున్నారని, ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ప్రత్యేక విభాగం రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ప్రతిరోజూ పర్యవేక్షిస్తోందని పేర్కొన్నారు.
వార్డెన్ హాస్టల్‌లో ఉంటే 90 శాతం సమస్యలు పరిష్కారం :
సీనియర్ అధికారులు తరచూ హాస్టళ్లను సందర్శిస్తున్నప్పటికీ, సంబంధిత హాస్టల్ వార్డెన్లు స్థానికంగా ఉంటూ నిరంతరం పర్యవేక్షించడం అత్యంత కీలకమని కలెక్టర్ అన్నారు. వార్డెన్ హాస్టల్‌లోనే ఉండేలా చర్యలు తీసుకుంటే 90 శాతం సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. వచ్చే వారం నుంచి తాను రెసిడెన్షియల్ విద్యా సంస్థలను అర్ధరాత్రి, తెల్లవారుజామున వంటి అనూహ్య సమయాల్లో ఆకస్మికంగా తనిఖీ చేస్తానని తెలిపారు. ఆ సమయంలో హాస్టల్ వార్డెన్ విధుల్లో లేకపోతే వెంటనే సస్పెన్షన్‌కు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# రక్తదాతల సేవలు అభినందనీయం

- డి.ఎస్.పి మధుసూదన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యుడు: డాక్టర్ బాలు.
- రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాతలకు సన్మానం.



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 1/అక్షరం న్యూస్:
కామారెడ్డి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ని స్వార్ధంగా,అత్యవసర పరిస్థితుల్లో రక్తాన్ని అందజేస్తున్న రక్తదాతలకు కామారెడ్డి డిఎస్ పి మధుసూదన్, రెడ్ క్రా స్ జిల్లా సమన్వయ సభ్యుడు డాక్టర్ బాలు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కామారెడ్డి డిఎ స్పి మధుసూదన్ మాట్లాడుతూ రక్తదాతలు ప్రాణదాత లని,ఆపదలో ఉన్న వారి కోసం ఎంతదూరమైనా వెళ్లి ర క్తదానం చేస్తున్నారని,నేటి యువతకు ఆదర్శంగా నిలిచి న రక్తదాతల సేవలు అభినందనీయమని అన్నారు. గత 20 సంవత్సరాలుగా డాక్టర్ బాలు ఆధ్వర్యంలో రక్తదా నం ద్వారాఅందిస్తున్న సేవలను ఆయన అభినందించారు. ఐవిఎఫ్ సేవాద ళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యుడు డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007 నుండి రక్తదాన కార్యక్రమాలను కామారెడ్డి పట్టణ కేంద్రం నుండి ప్రారంభించి, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్య వసర పరిస్థితుల్లో ఉన్నవారికి కావాల్సిన రక్తాన్ని అంద జేయడం జరుగుతుందని, 20 సంవత్సరాల వ్యవధిలో వేలాది యూనిట్ల రక్తాన్ని తలసేమియా బాధిత చిన్నా రులకు 6000 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించి, భారత దేశంలోనే మొట్టమొదటిసారిగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్,ఇండియా బుక్స్ ఆఫ్ రికార్డులను స్వచ్ఛందంగా ముందుకు వచ్చే రక్తదాతల సహకారంతోనే సాధించడం జరిగిందని అన్నారు. నిస్వార్ధంగా సేవచేస్తున్న రక్తదాతలను అభినందించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని అన్నారు. అనంతరం అత్యవసర పరిస్థితుల్లో అనేకసా ర్లు ఆపదలో ఉన్నవారికి ఆదుకున్న రక్తదాతలులక్క బ త్తిని రవికుమార్(దోమకొండ), ఎండి వాజిద్ ఏఆర్ కానిస్టేబుల్, బద్దం నిశాంత్ రెడ్డి ( బిక్కనూరు),ఎల్లారెడ్డి పట్టణ పట్టణ కేంద్రానికి చెందిన, ప్రభుత్వ ఉపాధ్యాయుడు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు మొహమ్మద్ జమీల్ అహ్మద్, కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడు పర్స వెంకటరమణలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫార్మా కౌన్సిల్ సభ్యులు, ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలువేరి మారుతి,రెడ్ క్రాస్ జిల్లా సభ్యులు కుసుమ శ్రీకాంత్,ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎర్రం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, సలహాదారుడు జలిగామ శ్రీకాంత్,రెడ్ క్రాస్ సభ్యులు, రక్తదాతలు పాల్గొన్నారు.

# 15 రోజుల్లో మండలాల వారీగా యాక్షన్ ప్లాన్ రెడీ చేయండి

- ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలు అర్హులకు చేరేలా చూడాలి
- గ్రామాల్లో అభివృద్ధి పనులను పరుగులు పెట్టించాలి
- విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి.. పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తరచూ సందర్శించాలి
- మండలాల అభివృద్ధిలో స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలదే కీలక పాత్ర
- గ్రామాల సమస్యలను గుర్తించి సత్వర పరిష్కారానికి చర్యలు..

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**



కరీంనగర్/అక్టోబర్01 /అక్షరం న్యూస్ : జిల్లాలోని అన్ని మండలాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును మరింత వేగవంతం చేసేందుకు 15 రోజుల్లో మండలాల వారీగా సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. మండలాల అభివృద్ధిలో స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు కీలకంగా వ్యవహరించాలని సూచించారు. యాక్షన్ ప్లాన్‌కు అనుగుణంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు కూడా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

నూతనంగా ప్రారంభించిన కలెక్టరేట్ భవనంలోని సమావేశ మందిరంలో గురువారం రాత్రి జిల్లాలోని మండలాల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలతో కలెక్టర్ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, గ్రామాల్లో సమస్యల పరిష్కారం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారు.

**గ్రామాల్లో పర్యటిస్తూ సమస్యలు గుర్తించాలి**

స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు తరచూ గ్రామాలను సందర్శించాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సహకారం తీసుకుని సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి.**

విద్య, వైద్య రంగాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు తరచూ ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో విద్యార్థులు, ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను తెలుసుకుని, పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాలు, మౌలిక వసతులు, తాగునీరు, పారిశుధ్యం తదితర అంశాలను పరిశీలించాలని సూచించారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా, అవసరమైన సౌకర్యాలు ఉన్నాయా అనే అంశాలను తరచూ పరిశీలించి లోపాలను గుర్తించి పరిష్కరించాలన్నారు.

**అభివృద్ధి పనులకు వేగం పెంచాలి.**

గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే ప్రారంభించిన పనులను సత్వరమే పూర్తి చేయడంతో పాటు మంజూరైన పనులు వెంటనే ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో అంగన్‌వాడీ భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, వీవో భవనాల నిర్మాణ పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి పనులు వేగంగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. గ్రామాల్లో జలసిరి పనులను విస్తృతంగా చేపట్టాలని సూచించారు.

**ఇందిరమ్మ ఇళ్లపై ప్రత్యేక దృష్టి.**

మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను సత్వరమే పూర్తి చేసి గృహప్రవేశాలు జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేసి, నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు.

**సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన.**

నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్‌పై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. పథకానికి అర్హులైన వారికి అవసరమైన సహాయం అందించి, వారు ప్రభుత్వ ప్రయోజనాలను పొందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

**పీపీపీటీలతో సిద్ధంగా ఉండాలి.**

ప్రతి మండలంలోని గ్రామాల వారీగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల అమలు, పెండింగ్ పనులు, విద్య, వైద్యం, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలను గుర్తించి 15 రోజుల్లో మండలాల వారీగా యాక్షన్ ప్లాన్ రూపొందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అందులో పేర్కొన్న అంశాలపై పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు కూడా సిద్ధం చేసుకోవాలని సూచించారు. మండలాల అభివృద్ధిలో స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు బాధ్యతాయుతంగా వ్యవహరించి లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రత్యేకంగా ప్లానింగ్ డిపార్ట్మెంట్ అధికారులతో నిధుల వినియోగంపై అవగాహన కల్పించారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609